దిక్రైమ్ న్యూస్ Crime News
తెలుగు దినపత్రిక


శుక్రవారం, అక్టోబర్ 11, 2024 | సంపుటి - 20 | సంచిక 19 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## రతన్ టాటా మృతికి రాష్ట్రపతి , ప్రధాని సంతాపం

### దిగ్గజ పారిశ్రామికవేత్తను కోల్పోయామని నివాళి

### రతన్ మృతికి రాహుల్ గాంధీ సంతాపం




న్యూఢిల్లీ : దిగ్గజ పారిశ్రామిక వేత్త, టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా కన్ను మూశారు. వయోసంబంధిత సమస్యలతో బాధపడు తున్న ఆయన ముంబైలోని బ్రీచ్ క్యాండీ దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు.

2లో






# మహా స్వాప్నికుడా.. మళ్లీరా...



## అశ్రునయనాల మధ్య రతన్ టాటా అంత్యక్రియలు

- మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహణ
- అమిత్ షా, సిఎం షిండే,పారిశ్రామిక దిగ్గజాల నివాళి

పారిశ్రామిక దిగ్గజం,టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు అశ్రు నయనాల మధ్య పూర్తయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు పలువురు ప్రముఖులు రతన్ టాటా పార్థివదేహం వద్ద నివాళి అర్పించారు. ప్రజల సందర్శన కోసం టాటా పార్థివదేహాన్ని ఆయన నివాసం నుంచి ఎన్‌సీపీఏ గ్రౌండ్‌కు తరలించారు. అనంతరం గురువారం సాయంత్రం అక్కడ నుంచి వర్లీ వరకు కొనసాగిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. 2లో



## రతన్ టాటా మరణంపై రేవంత్ దిగ్భ్రాంతి



ప్రముఖ పారిశ్రామిక వేత్త, మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

2లో

# రేవంత్ పాలనలో రైతులకు నిద్ర లేదు

### ఇచ్చిన హామీల కోసం రోడ్డెక్కుతున్నారు

### మాజీ మంత్రి కేటీఆర్



**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్నదాతలను కష్టాలను వెంటాడుతూనే ఉన్నాయి. రేవంత్ పరిపాలనలో రైతు కంటి నిండా నిద్రపోయే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత విద్యుత్ కోసం పోరాటం, రైతుబంధు కోసం పోరాటం, రుణమాఫీ కోసం పోరాటం.. ఇలా అనేక రకాలుగా అన్నదాతలు రోడ్డెక్కుతూనే ఉన్నారు. చివరకు వరద పాలైన పంటలకు నష్ట పరిహారం చెల్లించడంలో కూడా రైతులను రేవంత్ ప్రభుత్వం నిలువునా మోసం చేసింది.**

హైదరాబాద్ : వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని.. వంచనతో మళ్లీ రేవంత్ సర్కార్ ముంచిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే.. వేల ఎకరాలకే అరకొర సాయం చేసి చేతులు దులుపుకోవడం అన్యాయం అని మండిపడ్డారు. 4.15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు.. వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా..? అని కేటీఆర్ నిలదీశారు. పంట నష్టం అంచనాలను తలకిందులుగా ఎందుకు మార్చేసారు..? ఏకంగా 3 లక్షల 35 వేల ఎకరాలు ఎట్లా ఎగిరిపోయాయి..? 79,574 ఎకరాలకే కంటి తుడుపుగా పరిహారం ఇచ్చి మమ అనిపించడం దారుణం..! అపార నష్టంతో అల్లాడుతున్న రైతుల ఆదుకునే విషయంలోనూ ఉదారంగా వ్యవహరించలేరా..?

మిగతా 2లో

# కొండా సురేఖపై కెటిఆర్ దావా

### నాగార్జున కేసులో సురేఖకు కోర్టు నోటీసులు



హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. నాంపల్లి ప్రత్యేక కోర్టులో ఆయన తరఫు న్యాయవాది ఉమామహేశ్వర్‌రావు దీనికి సంబంధించిన పిటిషన్ దాఖలు చేశారు. భారాస నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌ను సాక్షులుగా పేర్కొన్నారు. ఇటీవల కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ సినీరంగంలోని పలువురిని ప్రస్తావిస్తూ కేటీఆర్‌పై ఆరోపణలు చేశారు. 2లో

## తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా విడుదల

### ఎపికి రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు




2లో

న్యూఢిల్లీ : కేంద్ర పనుల్లో రాష్ట్రాలకు చెల్లించాల్సిన వాటాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు కలిపి దాదాపు రూ.11 వేల కోట్లు విడుదల చేసింది.



# ఊరూవాడా సద్దులబతుకమ్మ సంబరాలు

### ట్యాంక్‌బండ్‌పై వైభవంగా బతుకమ్మ సంబరం

### పలు జిల్లాల్లో వేడుకగా సాగిన ఉత్సవాలు

హైదరాబాద్ : తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబురాలు చేసుకున్నారు. మహిళలంతా తీరొక్క పువ్వులతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ సంబురాలతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలు వెలుగులీనాయి. వేలాదిమందితో బతుకమ్మ ర్యాలీ నిర్వహించారు. అలాగే ట్యాంక్ బండ్ పరిసరాలు మహిళల సందడితో కళకళ లాడింది. ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

# తెలంగాణ ఐఏఎస్‌లకు కేంద్రం షాక్

## ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్ తదితరులకు షాక్

### పలువురు ఐఎఎస్‌లను ఎపికి కేటాయింపు

### వెంటనే రిపోర్టు చేయాలని కేంద్రం ఆదేశాలు



హైదరాబాద్ :

తెలంగాణకు కేటాయించాలన్న ఐఏఎస్, ఐపీఎస్‌ల అభ్యంతరాలను తోసి పుచ్చింది. వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి, వాణీ ప్రసాద్, మల్లెల ప్రశాంతి తదితర అధికారులు తమను తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. అయితే, వారందర్నీ తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ.. వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపింది. అయితే, తెలంగాణ కేడర్ కావాలంటూ 2లో

**తెలంగాణలో కొనసాగుతున్న పలువురు ఐఏఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆయా ఐఏఎస్ అధికారులు వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆమ్రపాలి కాట, విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న రోనాల్డ్ రోస్, వాణిప్రసాద్, ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కేడర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.**

# తెలంగాణ ఆడపడచులకు బతుకమ్మ శుభాకాంక్షలు

### ట్రాఫిక్ రూల్స్ పాటిద్దామని ప్రతిన చేయాలన్న పొన్నం

### బతుకమ్మ స్ఫూర్తితో చెరువులు కాపాడుకుందామన్న సీతక్క

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంత్రులు, పలువురు నేతలు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. ఇందులో వాహనదారులకు పలు సూచనలు చేశారు. సగటున దేశవ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని చెప్పారు. తెలంగాణలో సగటున రోజుకు 20 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని తెలిపారు. దసరా చెడుపై మంచి విజయం సాధించిన దానికి గుర్తు. కుటుంబ సభ్యులందరం కలిసి ఈ పండగకు ఆయుధపూజ చేసే సమయంలో ఒక ప్రతిజ్ఞ చేద్దాం.

## రతన్ టాటా మృతికి రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

రతన్ టాటా మరణ వార్తతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. రతన్ టాటా అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.దిగ్గజ వ్యాపారవేత్తకు నివాళి అర్పిస్తూ గురువారాన్ని సంతాప దినంగా ప్రకటించింది. అలాగే రతన్ టాటా మృతికి సంతాపం తెలుపుతూ జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ గురువారం సంతాప దినం ప్రకటించారు. రతన్ టాటా మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. భారత్ ఒక దిగ్గజ పారిశ్రామికవేత్తను కోల్పోయిందన్నారు. ఆయన చేసిన సేవలు ప్రపంచంలోని ఎందరికో స్ఫూర్తిదాయకమని ఎక్స్ వేదికగా ఆమె కొనియాడారు. రతన్ టాటా మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం తెలిపారు. రతన్ టాటా దూరదృష్టి ఉన్న వ్యాపార వేత్త అని మోడీ కొనియాడారు. ప్రతిష్టాత్మక వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వం అందించారని, మెరుగైన సమాజం కోసం ఆయన కృషి చేశారన్నారు. వ్యాపారం, దాతృత్వంలో రతన్ టాటా శాశ్వత ముద్ర వేశారని ఏఐసిసి అగ్రనేత రాహుల్ ప్రశంసించారు. పారిశ్రామికవేత్త, గొప్ప మానవతావాదిని భారత్ కోల్పోయిందని బాధను వ్యక్తం చేశారు. రతన్ టాటా నిష్క్రమణ పారిశ్రామికరంగానికి, దేశానికి తీరనిలోటు అని అన్నారు. నిబద్ధత, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తి రతన్ టాటా అని ప్రశంసించారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా విడుదల

ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు విడుదలయ్యాయి. అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.1,78,173 కోట్లు రిలీజ్ చేశారు. అక్టోబరు, 2024లో చెల్లించాల్సిన సాధారణ వాయిదాకు అదనంగా ఒక ముందస్తు వాయిదా వేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ముందస్తు వాటాగా రూ. 89,086.50 కోట్లతో కలిపి మొత్తం రూ. 1,78,173 కోట్లు రిలీజ్ చేసింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ వ్యయాలకు ఆర్థిక సాయం అందించడానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపింది.

## రేవంత్ పాలనలో రైతులకు నిద్ర లేదు

మానవత్వం ప్రదర్శించలేరా..? 5.20 లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్రం రిపోర్ట్ ఇచ్చింది నిజం కాదా..? ఇప్పుడు ఇంత భారీ కోతలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. పెట్టిన పెట్టుబడి కొట్టుకుపోయి.. రాళ్లు ఇసుక మేటలు వేసిన పొలాలను బాగుచేసుకోవడానికి మీరిచ్చే 10 వేలు ఏ మూలకూ సరిపోవు.. మరి అందులోనూ కుదింపులు చేయడం ఏమాత్రం సమంజసం కాదు..! అన్నదాత ఆపదలో వున్నప్పుడు ఆదుకోవడం.. ప్రభుత్వాల బాధ్యత..! ఆ బాధ్యత నుంచి తప్పించుకోకుండా నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి పరిహారం అందించండి..! రుణమాఫీలో దగా జరిగింది.. రైతు భరోసా జాడా పత్తా లేదు.. వరదలు ముంచెత్తి నష్టాల్లో.. కష్టాల్లో కూరుకుపోయిన రైతులకు అండగా నిలవట్లేదు..! అన్నదాతపై ఎందుకీ వివక్ష..? అని రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు.

## కొండా సురేఖపై కెటిఆర్ దావా

కొండా సురేఖపై ఇప్పటికే ప్రముఖ సినీనటుడు నాగార్జున క్రిమినల్ పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. ఇదిలావుంటే నాగార్జున పిటిషన్ ఆధారంగా మంత్రి కొండా సురేఖకు నాంపల్లికోర్టు నోటీసులు జారీ చేసింది. తన కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హీరో నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాంటూ ఈనెల 8న కోర్టును కోరారు నాగార్జున. అలాగే వాంగ్మూలం కూడా ఇచ్చారు. సాక్షిగా సుప్రియ వాంగ్మూలాన్ని కోర్టు రికార్డు చేసుకుంది. ఆపై ఈరోజుకు విచారణను వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 23కు నాంపల్లి కోర్టు వాయిదా వేసింది.

## కెసిఆర్‌ను విమర్శించకుండా ఉండలేరా

### విమర్శలే మీ ప్రభుత్వ విధానమా

### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ సబిత

హైదరాబాద్ : ఎక్కడ పడితే అక్కడ.. విద్యార్థులు, టీచర్ల ముందు కేసీఆర్‌ను విమర్శించడమే మీ విధానమా..? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా రెడ్డి సూటిగా ప్రశ్నించారు. గడిచిన పది నెలలలో కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్క సభలో అయినా మాట్లాడారా..? అని అడిగారు. నిన్న డీఎస్సీ నియామక పత్రాల అందజేత సందర్భంగా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శించిన తీరుపై సబితా ఇంద్రారెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి మాట్లాడేటప్పుడు అది ప్రభుత్వ కార్యక్రమా లేక పార్టీ కార్యక్రమా మర్చిపోతున్నారు. మీరు ఇచ్చాం అని చెప్తున్న టీచర్ పోస్టులు కేసీఆర్ మంజూరు చేసినవి కావా..? ఉన్నత విద్యాశాఖలో 3202 పోస్టులు, యూనివర్సిటీలలో 1081 పోస్టులు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసినవి కావా..? అని సబితా ఇంద్రారెడ్డి నిలదీశారు. ఇంటర్, టెక్నికల్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ సంబంధించి 3896 కాంట్రాక్టు ఉద్యోగులను కేసీఆర్ రెగ్యులర్ చేశారు అని చెప్తే బాగుండేది. ఎన్నికల ముందు మీరు చెప్పిన 25,000 టీచర్ పోస్టులు ఎందుకు ఇవ్వలేదు అని ఆ గురువుల ముందు చెప్తే బాగుండేది. ఎన్నికలప్పుడు 6000 పాఠశాలలు మూతపడ్డాయి అని అబద్ధం చెప్పిన మీరు, ఆ పాఠశాలల లిస్ట్ విడుదల చేస్తే బాగుండేది. మన ఊరు మన బడి కార్యక్రమం ఎందుకు ఆపేశారో చెప్తే బాగుండేది. 6 లక్షల మంది పేద విద్యార్థులు చదువుతున్న కేసీఆర్ ప్రవేశ పెట్టిన గురుకులాలను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేద్దాం అనుకుంటున్నది అని చెప్తే బాగుండేది. ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ ఎందుకు ఆపేశారో చెప్తే బాగుండేది. ఎన్నికల సమయంలో చెప్పినట్టు ప్రతి విద్యార్థికి 5 లక్షల విద్య భరోసా కార్డు ఎప్పుడు ఇస్తారో చెప్తే బాగుండేది. 19 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్న మీరు మిగితా పాఠశాలలను గాలికి వదిలేశాము అని చెప్తే బాగుండేది అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు.

# మహా స్వాప్నికుడా..మళ్లీరా...



ముంబై : వర్లీ శ్మశానవాటికలో రతన్ టాటా పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అయితే, పార్సీ మతస్థుడైనప్పటికీ ఎలక్ట్రిక్ విధానంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి. కేంద్రహోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటి సిఎం ఫడ్నవీస్, శక్తికాంద్ దాస్, అంబానీ దంపతులు, ఇతర ప్రముఖులు నివాళి అర్పించారు. హిందూ, ముస్లింల మాదిరి కాకుండా పార్సీల అంత్యక్రియలు భిన్నంగా ఉంటాయి. మానవ శరీరాన్ని ప్రకృతి బహుమతిగా భావిస్తారు. అందుకే శరీరాన్ని తిరిగి ఇచ్చే సంప్రదాయాన్ని పాటిస్తారు. దహనం, ఖననం చేయడం వల్ల ప్రకృతి వనరులైన నీరు, గాలి, అగ్ని కలుషితం అవుతాయని జొరాస్ట్రియన్‌ల విశ్వాసం. అందుకే ప్రత్యేక విధానంలో అంత్యక్రియలు చేస్తారు. అంత్యక్రియలకు ముందు పార్సీ సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం పార్థివదేహాన్ని అంత్యక్రియల కోసం నిర్దేశిరచిన ప్రత్యేక ప్రదేశానికి తీసుకెళ్తారు. దాన్ని టవర్ ఆఫ్ సైలెన్స్ లేదా దఖ్మా అని పిలుస్తారు. రాబందులు వచ్చి తినేందుకు వీలుగా ఆ ప్రదేశంలో పార్థివదేహాన్ని ఉంచుతారు. ఈ మొత్తం పద్ధతిని దోఖ్‌మేనాశీనిగా పేర్కొంటారు. మన దేహం ప్రకృతి నుంచి వచ్చింది అలాగే తిరిగి ఐక్యమవ్వాలని వీరి ఆశయం. పార్సీల సంప్రదాయం ఇలా ఉన్నప్పటికీ..మారుతున్న పర్యావరణ పరిస్థితులు, రాబందుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యల కారణంగా దఖ్మా పద్ధతిలో అంత్యక్రియలు కష్టంగా మారింది. దీంతో సోలార్ లేదా విద్యుత్ విధానంలో దహన వాటికల్లోనే పార్సీలు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. నీరు, అగ్ని, నేల కాలుష్యం కాకుండా జొరాస్ట్రియన్ నియమాలకు అనుగుణంగానే అంతిమ సంస్కారాలు కొనసాగిస్తున్నారు.రతన్ టాటా మరణించిన తర్వాత ఆయన అంత్యక్రియలు ఏ పద్ధతిలో జరుపుతారన్న దానిపై విస్తృత చర్చ జరిగింది. ఆయన పార్ధీవ దేహం వద్ద పార్శీ, మస్లిం, క్రిస్టియన్ , సిఖ్ అలాగే హిందూ మతాలకు చెందిన వారు ప్రార్థనలు చేస్తూ కనిపించారు. రతన్ టాటాకు నివాళులు అర్పించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు, వీఐపీలు ముంబైకి తరలి వచ్చారు రతన్ టాటా ఒక్క వ్యాపారవేత్తంగానే కాకుండా సేవతత్పరతో చాలా దేశ ప్రజల మన్ననలు పొందారు. అందుకే ఆయన లేరనే వార్త తెలిసిన తర్వాత అందరూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ ఐఏఎస్‌లకు కేంద్రం షాక్

11 మంది అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే, అధికారుల వినతిని కేంద్రం తిరస్కరించింది. అధికారులంతా సొంత రాష్ట్రంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన అనంతరం ఆమ్రపాలి కేంద్ర సర్వీసుల నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్‌జీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్‌గా కొనసాగుతున్న సమయంలోనే జీహెచ్ఎంసీ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎంతో మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ ఆమెకే ఐదు కీలక పోస్టులను సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించారు. ఆ తర్వాత జరిగిన బదిలీల్లో మిగతా పోస్టులను నుంచి ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ పోస్టుతోపాటు పలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారి కాటా అమ్రపాలికి కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ షాక్ ఇచ్చింది. తనను తెలంగాణ క్యాడర్‌లోనే కొనసాగించాలని పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించింది. ఆమెను విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు కేటాయిచారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో జాయినవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. 2010 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన అమ్రపాలి తనను తెలంగాణ స్థానికత ఉన్న అధికారిగా గుర్తించాలని చేసిన విజ్ఞప్తిని తోసి పుచ్చారు. ఖండేకర్ కమిటీ చేసిన సిఫారసుల ఆధారంగా ఆమె ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కే చెందుతారని కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన తర్వాత సివిల్ సర్వీసు అధికారుల కేటాయింపు కోసం ఖండేకర్ కమిటీని నియమించారు. ఆ కమిటీ నిబంధనల ప్రకారం విభజించింది. అయితే ఆ నివేదికలో పేర్కొన్న పలువురు తమ క్యాడర్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కేంద్రానికి,క్యాట్‌కు దరఖాస్తుకు పెట్టుకున్నారు. ఏపీకి కేటాయించిన ఎక్కువ మంది తాము తెలంగాణ స్థానికతతో ఉన్నామని తమకు తెలంగాణ క్యాడరే కావాలని ఉండిపోయారు. అలాంటి అధికారి అయిన సోమేష్ కుమార్ ఏపీలో సీఎస్‌గా ఉండగా కోర్టు ఏపీకి వెళ్లాల్సిదేనని స్పష్టం చేసింది. దాంతో ఆయన తెలంగాణ నంచి రిలీవ్ అయి ఏపీలో రిపోర్ట్ చేసి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. ఇప్పుడు అమ్రపాలికి కూడా దాదాపుగా అదే పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ కమిషనర్ గా ఉన్న ఆమె ఉన్న పళంగా ఏపీలో రిపోర్టు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఖండేకర్ కమిటీ సిఫారసులు చేసిన సమయంలో స్థిర నివాసం అనే కాలమ్‌ను కీలకంగా తీసుకున్నారు. యూపీఎస్సీకి దరఖాస్తు చేసిన సమయంలో కాట అమ్రపాలి తన పర్మినెంట్ అడ్రస్‌గా విశాఖ పట్నంను పేర్కొన్నారు. ఖండేకర్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత ప్రత్యూష్ సిన్హా కమిటీ ఆ నివేదిక ఆధారంగా క్యాడర్ ను కేటాయించింది. ప్రత్యూష్ సిన్హా కమిటీ మొదట్లోనే ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. హైకోర్టు కూడా ఖండేకర్ కమిటీ ఆధారంగా ప్రత్యూష్ సిన్హా కమిటీ చేసిన సిఫారసులనే అమలు చేయాలని స్పష్టం చేసింది. కాట అమ్రపాలికి ప్రస్తుతం అన్ని మార్గాలు మూసుకుపోయినట్లేనని ఆమె ఖచ్చితంగా తెలంగాణలో రిలీవ్ అయ్యి.. ఏపీలో రిపోర్టు చేయాల్సిందేనని భావిస్తోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత వరంగల్ జిల్లాకు కలెక్టర్ గా చేసిన అమ్రపాలి తర్వాత కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఓఎస్డీగా.. ప్రధానమంత్రి కార్యాలయంలోనూ పని చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ తెలంగాణకు వచ్చారు రేవంత్ సర్కార్ లో ఆమెకు కీలక పోస్టులు దక్కాయి. అయితే ఇప్పుడు ఏపీకి తప్పక వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ఊరూవాడా సద్దులబతుకమ్మ సంబరాలు

సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూడి సిఎం మల్లు భట్టి విక్రమార్కలు సంబురాలకు హాజరయ్యారు. వందలాది మంది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడారు. వేలాది మంది మహిళలతో హనుమకొండ పద్మాక్షి అమ్మవారి గుండం కిక్కిరిసిపోయింది. వికారాబాద్ జిల్లా తాండూరులో మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మ ఆడారు. కరీంనగర్, నల్గొండ, అదిలాబాద్ తదితర జిల్లాల్లో బతుకమ్మ సంబరాలు కోలాహలంగా సాగుతున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ సంబురాలు నేటితో ముగిసాయి. తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. గురువారం చివరి రోజైన సద్దుల బతుకమ్మ కావడంతో తెలంగాణ గల్లీగల్లీ నుంచి హైదరాబాద్ బస్తీల వరకు వేడుకలు ఆకాశాన్ని అంటాయి. ఇటు ట్యాంక్‌బండ్ పరిసరాల్లో మంత్రి సీతక్క సహ పలువురు మహిళ నేతలు, మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనగా.. మరోపక్క ఊరూవాడా పూలవనంలా మారిపోయింది. మహిళలు, యువతులు, చిన్నారుల ఆటపాటలతో రాష్ట్ర వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తున్నాయి. రాష్ట్ర ఆవిర్భావం నుంచే బతుకమ్మ సంబురాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. దీంతోపాటు బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి గౌరవించింది. బతుకమ్మల నిమజ్జనానికి ఊళ్లలో ఉండే చెరువులతో పాటు హైదరాబాద్ వాసులు తమ సమీప నీటి వనరులను ఉపయోగించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాజ్‌భవన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సతీమణి సుధాదేవ్ పాల్గొన్నారు. గవర్నర్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సంబురాలు జరుపుకుంటుండడంతో పూల పండుగ విశిష్టతను అధికారులు గవర్నర్ దంపతులకు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మనకు పూర్వీకులు ఇచ్చిన గొప్ప ఆచారం, సంస్కృతీ బతుకమ్మ అన్నారు. భవిష్యత్ తరాలకు ఈ పండుగను అందించడమే మన బాధ్యత అని, చెరువులను కబ్జాలు కాకుండా కాపాడుకుందామని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ రోజు చెరువులు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని, చెరువులకు పూజలు చేసే పండుగ బతుకమ్మ అని, తెలంగాణ అంటేనే చెరువులు అని, బతుకమ్మ చెరువుల్లో నీరు తాగేదని, పొలాలకు నీరు అందించేదని ఆమె తెలిపారు. మన జీవన శైలి చెరువులపై ఆధారపడి ఉందని, హైదరాబాద్‌కు లేక్ సిటీ అని పేరు ఉండేదని, కానీ, ఈ రోజు అవి కనుమరుగు అయిపోయాయని ఆమె తెలిపారు. ఆటలు, పాటలు, బతుకమ్మకు పూజలు ఇది తరతరాలకు అందించాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

## తెలంగాణ ఆడపడచులకు బతుకమ్మ శుభాకాంక్షలు

ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం, హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకుందామని ప్రమాణం చేద్దాం. మద్యం తాగి వాహనం నడపరాదు.. ఇది ప్రమాదానికి సూచిక' అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ మంత్రి సీతక్క సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ స్ఫూర్తితో ప్రకృతిని, చెరువులను కాపాడుకుందామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. చెరువులకు బతుకమ్మకు అవినాభావ సంబంధం ఉందని.. చెరువులు నిండితేనే మన పంటలు పండుతాయన్నారు. పంటలు పండుతేనే మనం పండుగ చేసుకోగలుగుతామన్నారు. అందుకే అందరమూ చెరువులను కాపాడుకుందామని చెప్పుకొచ్చారు. బతుకు నిచ్చే పండగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. వర్షాకాలం ముగుస్తున్న సమయంలో బతుకమ్మ పండుగను జరుపుకుంటామని తెలిపారు. చెరువులకు పూజలు చేసే పండుగ బతుకమ్మ అని అన్నారు. చప్పట్లతో ఆడుతూ గొంతెత్తి పాడటం వల్ల ఆనందం, ఆరోగ్యం కలుగుతాయన్నారు. ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇచ్చి పండుగ బతుకమ్మను ఘనంగా నిర్వహించు కుందామన్నారు. పూలను పూజిస్తూ, చెరువులను ఆరాధిస్తూ బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని మంత్రి సీతక్క వెల్లడించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని కేటీఆర్ అన్నారు. పూలను, ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుమైన పండుగన్నారు. దేశంలోనే ఎక్కడ లేని అరుదైన, అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తుచేసుకున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను జరుపుకుంటారన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు, వెలుగు నింపాలని కోరుకుంటున్నాని తెలుపుతూ ఆడబిడ్డలందరికీ కేటీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోనున్నారు. ఈరోజుతో బతుకమ్మ సంబురాలు ముగియనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ వేడుకల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇటు ట్యాంక్ బండ్ వద్ద కూడా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు హాజరుకానున్నారు. బతుకమ్మ సంబరాల నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపారు. ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## రతన్ టాటా మరణంపై రేవంత్ దిగ్భ్రాంతి

హైదరాబాద్ : ఈరోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కొనియాడారు. పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమని అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా రతన్ టాటా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు రేవంత్. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు.

## పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు

### రేవంత్ ఆరోపణలను తిప్పికొట్టిన వినోద్

హైదరాబాద్ : తాను పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు.. నా చరిత్ర అందరికీ తెలుసు అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంపై తుపాకీ పెట్టిన రేవంత్ రెడ్డా నా గురించి మాట్లాడేది అని వినోద్ కుమార్ చురకలంటించారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.నాకు ఓడిపోతే కేసీఆర్ ఉద్యోగం ఇచ్చారని రేవంత్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఆరంభం నుంచి నేను ఉన్నాను. నేను తెలంగాణ కోసం ఎంపీగా రాజీనామా చేసి గెలిచాను. ఢిల్లీలో తెలంగాణ కోసం 32 పార్టీలను ఒప్పించేందుకు కేసీఆర్‌తో కలిసి ప్రయత్నించాను. ప్లానింగ్ బోర్డు చైర్మన్‌గా నా భాధ్యతను తెలంగాణ అభివృద్ధి కోసం నిర్వర్తించాను. నా గురించి సీఎం హేళనగా మాట్లాడారు కనుకే స్పందిస్తున్నానని వినోద్ కుమార్ తెలిపారు.కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చినా మేము ప్రచారం చేసుకోలేదు. మేము ఉద్యోగాలు ఇస్తే నియామక పత్రాలు పోస్టులో వెళ్ళేవి. ఇపుడు ఎల్బీ స్టేడియంలో ఇస్తున్నారు. మేమిచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగాలు ఇచ్చి ప్రచారం చేసుకుంటున్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాక ప్రచారం చేసుకోండి. కేసీఆర్ వల్లే తెలంగాణ వచ్చిందన్న రేవంత్ ఇపుడు కొరివి దయ్యం అంటున్నారు. రేవంత్ రెడ్డికి ఎన్ని నాలుకలు ఉన్నాయి..? రేవంత్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్లు లేనే లేవు అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

## కష్టాలు ఎవ్వరికీ శాశ్వతం కాదు...

### చీకటి తరవాత వెలుగు తప్పదు

### రేపల్లె నియోజకవర్గ సమీక్షలో జగన్

అమరావతి : కష్టాలు ఎప్పుడూ శాశ్వతంగా ఉండవని.. చీకటి తర్వాత వెలుగు తప్పకుండా వస్తుందని, ఇది సృష్టి సహజమని వైకాపా అధినేత జగన్ చెప్పుకొచ్చారు. విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష అని అన్నారు. వ్యక్తిత్వమే మనల్ని ముందుకు నడిపిస్తుంది.. మనం చేసిన మంచి పనులు ఎక్కడికీ పోలేదు. మనం చేసిన మంచి ప్రతి ఇంట్లో ఉందని పేర్కొన్నారు.రేపల్లె నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ...రేపల్లె నియోజకవర్గంలో అనుకోని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయన్నారు. కార్యకర్తలు ఏ గ్రామంలోనైనా ఈ పనులన్నీ చేశామని గర్వంగా చెప్పుకోగలరన్నారు. చంద్రబాబులా అబద్దాలు ఆడలేకపోయామని విమర్శించారు. చంద్రబాబు అబద్దాలతో పోటీపడలేకపోయామన్నారు. ఒకవేళ అలాంటి అబద్దాలు చెప్పినా.. ఇవాళ ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పిల్లలు రూ.15వేలు గురించి అడుగుతారు.. మహిళలు రూ.18వేలు గురించి అడుగుతారు.. పెద్దవాళ్లు రూ.48వేల గురించి అడుగుతారు.. మన హయాంలో ఇసుక మీద ప్రభుత్వానికి డబ్బులు వచ్చేవి.. ఇవాళ ఉచితం లేదు కానీ రెట్టింపు కన్నా, ఎక్కువరేట్లకు అమ్ముతున్నారని అంటూ మండిపడ్డారు. చంద్రబాబు అబద్దాలు చెప్పారని.. ప్రజలను అబద్దాలతో మోసం చేశారన్నారు. ఆ మోసాలకు గురైన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అన్నీ చేసిన వైసీపీకే ఇలా అయితే, ప్రజలను ఇంతలా మోసం చేసిన చంద్రబాబును ప్రజలు ఏం చేస్తారో అని... చంద్రబాబుకు సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరంటూ వ్యాఖ్యలు చేశారు. పార్టీని వీడి మోపిదేవి వెంకట రమణ వెళ్లిపోవడం బాధాకరమన్నారు. మోపిదేవి వెంకటరమణ విషయంలో ఎప్పుడూ తప్పు చేయలేదన్నారు. ఏరోజైనా మోపిదేవి వెంకటరమణకి మంచే చేశామని చెప్పుకొచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినా మంత్రి పదవి ఇచ్చామని తెలిపారు.





## తూప్రాన్‌లో ఘనంగా

# సద్దుల సంబరం

ఆకర్షణీయం... అమ్మవారి రూపం...

## ఆడి పాడారు.. సాగనంపారు

**తూప్రాన్ సద్దుల బతుకమ్మ సంబరాలలో వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో తెలుగు పండితురాలుగా విధులు నిర్వహిస్తున్న కె. అర్చన తీరొక్క పూల అమ్మవారి రూపుతో తయారు చేసిన బతుకమ్మ ఆకర్షణీయంగా నిలిచింది. అక్కడికి వచ్చిన ఆడపడుచులు అభినదించడంతో పాటు బతుకమ్మతో సెల్ఫీలకు ఎగబడటం, ఫోటోలు దిగటం విశేషం...**



యావత్ తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పల్లె నుంచి పట్నం వరకు వాడలన్నీ పూల వనాలుగా మారాయి. మహిళలు, యువతులు, చిన్నారుల ఉయ్యాల పాటలతో రాష్ట్రవ్యాప్తంగా సందడి నెలకొన్నది. ఈ నెల 2న ఎంగిలి పూలతో మొద లైన బతుకమ్మ సంబురాలు.. సద్దులతో ముగిశాయి. పూలనే పూజించే పండుగలో రాష్ట్రంలోని ఆడపడుచులు.. చిన్నా పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు. గునుగు, తంగేడు, తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం గ్రామ, వార్డు కూడళ్లలోకి తీసుకొచ్చి ఉయ్యాల పాటలు పాడారు. పాటకు తగ్గట్లుగా చప్పట్లు చరుస్తూ ఆటలాడారు. తూప్రాన్‌లో చెరువు గట్టు బతుకమ్మలతో, శోభాయాత్ర అనంతరం క్రాకర్, లేజర్ షో ఏర్పాటు చేయగా.. అందరినీ అలరించింది. బతుకమ్మలతో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ఆటలాడారు.

**ఆకర్షణీయం....అమ్మవారి రూపం....**

తూప్రాన్ సద్దుల బతుకమ్మ సంబరాలలో వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో తెలుగు పండితురాలుగా విధులు నిర్వహిస్తున్న కె. అర్చన తీరొక్క పూలతో అమ్మవారి రూపుతో తాయారు చేసిన బతుకమ్మ ఆకర్షణీయంగా నిలిచింది. అక్కడికి వచ్చిన ఆడపడుచులు అభినదించడంతో పాటు బతుకమ్మతో సెల్ఫీలకు ఎగబడటం విశేషం. చివరకు బతుకమ్మలను చెరువులు, నదులతో పాటు బతుకమ్మ ఘాట్లలో నిమజ్జనం చేసి వెళ్లిరా గౌరమ్మను సాగనంపారు. ఆ తర్వాత మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

తూప్రాన్, (ది క్రైమ్ న్యూస్):









# సంపాదకీయం

## రుషితుల్యుడు.. మన రతన్ టాటా !

భారతదేశం నిజంగానే పుణ్యదేశం...ఈ మట్టి మహిమేమో కానీ పలు సందర్భాల్లో పుణ్యపురుషులు ఉద్భవిస్తూనే ఉంటారు. మన అదృష్టం ఏమంటే రతన్ టాటా లాంటి ఓ పుణ్య పురుషుడిని మనతరంలో మనమంతా కళ్లముందు చూశాం. నమంతా ఇప్పుడు రతన్ టాటా అనే ఓ మహానుభావుడిని ప్రత్యక్షంగా చూశాం. ఆయన గురించి తెలుసుకున్నాం. ఆయన చర్యలను గమనించాం. ఆయన దేశం కోసం తపించి.. ఈ దేశ యువతకు మర్గనిర్దేశనం చేసేందుకు పడిన శ్రమను చూశాం. ఓ పారిశ్రామిక దిగ్గజంలా కాకుండా ఈ దేశాన్ని ముందుకు నడిపించే చోదకుడిలా టాటా ఎప్పుడూ ఆలోచించేవారు. ఇతర పారిశ్రామికవేత్తలకు రతన్ టాటా భిన్నం. ఆయన ఆలోచనలు భిన్నం. ఆయన నడవడి భిన్నం. ఆడంబరాలకు ఆయన దూరం. సన్మానాలంటే పెద్దగా ఇష్టం ఉండదు. రతన్ టాటా జీవితమంతా సింప్లిసిటీకి మారు పేరు. ఆయన జీవితాన్ని పరిశీలిస్తే రామాయణంలో జనకుని పాత్ర లాంటి ఎన్నో ఉదాహరణలు దొరుకుతాయి! అలాంటి ఓ మహానుభావుడు టాటా సంస్థను దిగ్గజ సంస్థగా ప్రపంచ వ్యాపార రంగంలో తీర్చి దిద్దారు. అలాగే నిజాయితీగా వ్యాపారం చేశారు. ఉప్పు నుంచి..విమానం వరకు స్పృషించని రంగాలు లేవు. నిజంగా యువతకు ఆయన ఓ రోల్ మోడల్. ఎలా ఎదగాలో..ఎలా మసలు కోవాలో..ఎలా వ్యాపారాన్ని నిజాయితీగా విస్తరించాలో అన్నదానికి కూడా ఆయన రోల్ మాడల్. తన వ్యాపారం కోసం ఏనాడూ రాజకీయ నేతల చుట్టూ తిరిగిన సందర్భాలు లేవు. ఆయన చుట్టే రాజకీయ నేతలు తిరిగి..తమ రాష్ట్రాల్లో వ్యాపారాన్ని పెట్టాలని అర్థించేవారు. రతన్ టాటా మరణంతో భారత దేశ పారిశ్రామిక చరిత్రలో ఒక శకం ముగిసింది! జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య యవనికపై తనదైన ముద్ర వేసిన పారిశ్రామిక వేత్త, చైర్మన్ ఎమెరిటస్ ఆఫ్ టాటా సన్స్.. రతన్ నావల్ టాటా (86) ఇక లేరు అన్న విషయం నిజంగానే జీర్ణించుకోలేని వార్త. దేశం కోసం తపించిన ఓ తపస్వి నింగికేగాడు. తన జ్ఞాపకాలను , తన వ్యాపార సామ్రాజ్యాన్ని మనకు వదిలేసి కనిపించని లోకాలకు చేరుకున్నాడు. ఎంతటి పుణ్యం చేసుకుంటే తప్ప ఇంత గొప్ప జన్మ దక్కదు. వంటగదిలో వాడే ఉప్పు నుంచి.. ఆకాశంలో ఎగిరే విమానాల దాకా.. ఎన్నెన్నో ఉత్పత్తులు, సేవలతో భారతీయుల నిత్యజీవితంలో భాగమైన టాటా సామ్రాజ్యాన్ని రెండు దశాబ్దాలపాటు నడిపించిన ఆ పారిశ్రామిక దిగ్గజం.. మరలిరాని లోకాలకు తరలిపోయారు! అత్యంత నిరాడంబరంగా జీవించిన రతన్ టాటా అవివాహితుడు. ముంబయిలోని అత్యంత చిన్న ఇంట్లో ఆయన నివసించేవారు. తన టాటా సెడాన్ కారును ఆయనే నడిపేవారు. ప్రైవసీని ఎక్కువగా ఇష్టపడేవారు. మీడియా ప్రచారానికి దూరంగా ఉండేవారు. తనతోపాటు పుస్తకాలను, సీడీలను, పెంపుడు కుక్కలను ఉంచుకునేవారు. రతన్ టాటా సేవాగుణంలో అత్యున్నతుడు. 1970లలోనే ఆయన సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ ఆసుపత్రి, వైద్య కళాశాలకు శ్రీకారం చుట్టారు. 1991లో ఆయన టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక, టాటా గ్రూప్ సేవా కార్యక్రమాలు కొత్త రూపును సంతరించుకున్నాయి. టాటా ట్రస్టులను మరింతగా విస్తరించారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌ను స్థాపించారు. విద్యా రంగానికి మరింత ప్రోత్సాహమిచ్చారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యానికి అధినేత రతన్‌టాటా. కానీ, ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్టపడతారు. రతన్ టాటా నాయకత్వంలో.. టాటా గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది, జాగ్వార్, ల్యాండ్ రోవర్, కోరస్ స్టీల్ వంటి పెద్ద పెద్ద కంపెనీలను కొనుగోలు చేసింది. ఆయన టాటా కంపెనీని బహుళజాతి కంపెనీగా మార్చారు. సంస్థ విలువను నిలుపుకుంటూనే టాటా గ్రూప్‌ను ప్రపంచ బ్రాండ్‌గా మార్చారు. రతన్ టాటా దాతృత్వానికి పెట్టింది పేరు. టాటా గ్రూప్ సంపదలో అధిక భాగం టాటా ట్రస్ట్‌ల ద్వారా ధార్మిక కార్యక్రమాలకు కేటాయించేవారు. ఆయన ఎల్లప్పుడూ నైతిక వ్యాపార పద్ధతులను పాటిస్తూ.. సామాజిక బాధ్యత తీసుకోవాలని చెబుతుంటారు. రతన్ టాటా ఎప్పుడూ వినూత్నంగా ఆలోచించేవారు. ఆయన తీసుకున్న ఎన్నో సాహసోపేత నిర్ణయాలు సంస్థను ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడ్డాయి. ప్రపంచంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలలో రతన్ టాటా ఒకరు. అయితే ఆయన చెప్పుకో దగ్గ వ్యాపార దిగ్గజాలతో కలసి ఎక్కడా కనిపించే వారు కాదు. ఉప్పు నుంచి ఉక్కు వరకు టాటాలు ప్రవేశించని రంగమే లేదు. ఏ వ్యాపారమైనా నాణ్యతే, నమ్మకమే లక్ష్యంగా అంచెలంచెలుగా ఎదిగిన టాటా గ్రూప్ ప్రస్థానంలో రతన్ టాటా కృషి అసామన్యమైనది. ఆయన దగ్గరుండి వ్యవపారాన్ని నమ్మంతో ముందుకు నడిపించారు. టాటా ఉత్పత్తి అంటే నమ్మకం అన్న భావన కలిగించారు. అది భారతీయుల్లో విడదీయరాని బంధంగా మారింది. అత్యంత సాధారణ జీవితం గడుపుతూనే 6 ఖండాల్లోని వందదేశాల్లో టాటా గ్రూపునకు చెందిన 30 కంపెనీలకు ఆయన నేతృత్వం వహించారు. నిత్య మార్గదర్శ కుడిగా, దాతృత్వశీలిగా, మానవతావాదిగా నిలిచిన రతన్ టాటా.. ప్రపంచంలోనే దిగ్గజ వ్యాపారవేత్తల్లో ఒకరిగా ఎదిగారు. రతన్ టాటా ఎప్పుడూ లాభాల కంటే చిత్తశుద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్ట పడతారు. రతన్ టాటాకు ఉన్న ఈ ప్రత్యేక లక్షణాలే ఆయనను కార్పొరేట్ టైటాన్‌గా నిలబెట్టాయి. కార్ల రంగంలో దిగ్గజ కంపెనీగా నిలబెట్టినా.. సామాన్యులకు కారును అందుబాటులోకి తీసుకుని రావాలని తపించారు. ఆయన తపనలోంచి వచ్చిందే నానో కారు. కేవలం లక్షకే నానో కారును మార్కెట్లో ప్రవేశ పెట్టారు. అలా రతన్ టాటా 2009లో సామాన్యుల కోసం రూ. లక్షకే నానో పేరుతో చీపెస్ట్ కారును మార్కెట్లోకి తీసుకొచ్చారు. ప్రజలపట్ల ఉన్న ప్రేమకు ఇది నిదర్శనంగా చూడాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గొప్పతనం అంతాఇంతాకాదు. ఆయన మన నేలపై నడయాడిన ఓ రుషితుల్యుడు.

# అంచెలంచెలుగా ఎదుగిన రతన్ టాటా



**దేశ,విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసన**

**ఉప్పును అయోడైజ్డ్ ఉప్పుగా మార్చిన మేధావి**

**ప్రేమ ఫలించకపోవడంతో బ్రహ్మచారిగా జీవితం**


ముంబై : రతన్ టాటా 1937 డిసెంబరు 28వ తేదీన నావల్ టాటా, సోనూలకు రతన్ టాటా ముంబైలో జన్మించారు. 8వ తరగతి వరకు ఆయన ముంబయిలోని కాంపియన్ పాఠశాలలో చదివారు. ఆ తరువాత కేథడ్రల్ అండ్ జాన్ కానన్ పాఠశాలలో చదువు కొనసాగించారు. శిమ్లాలోని బిషప్ కాటన్ పాఠశాలలోనూ చదివారు. 1955లో న్యూయార్క్‌లోని రివర్‌డేల్ కంట్రీ స్కూల్‌లో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తరువాత కార్నెల్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్కిటెక్చర్ అండ్ స్టక్చరల్ ఇంజినీరింగ్‌లో పట్టా అందుకున్నారు. అనంతరం హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో చేరి అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేశారు. 1948లో ఆయన తల్లిదండ్రులు విడిపోయిన తర్వాత అమ్మమ్మ నవాజ్‌బాయి టాటా వద్ద పెరిగారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగుసార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో–చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించ లేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు. టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు జంషెట్జీ టాటాకు ముని మనవడైన రతన్ టాటా ముంబైలో జన్మించారు.

తల్లిదండ్రులు సూని టాటా, నావల్ టాటా.. ఆయన పుట్టిన పదేళ్లకు విడిపోయారు. ఇది కూడా టాటా జీవితంలో ఓ విషాదకరంగా మిగిలిపోయింది. ముంబై, సిమ్లాల్లో కొంతకాలం చదివిన అనంతరం.. ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం అమెరికాకు వెళ్లారు. అమెరికాలోని రివర్‌డేల్ కంట్రీ హైస్కూల్‌లో పట్టా పుచ్చుకున్న అనంతరం కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. 1959లో డిగ్రీ పట్టా పుచ్చుకున్న రతన్ టాటా.. 2008లో అదే కార్నెల్ యూనివర్సిటీకి 50 మిలియన్ డాలర్ల విరాళం ఇచ్చారు. ఆ విశ్వవిద్యాలయ చరిత్రలోనే అతిపెద్ద అంతర్జాతీయ దాతగా నిలిచారు. అమెరికాలో పట్టభద్రుడైన అనంతరం.. 1961లో ఆయన టాటా గ్రూపులో చేరారు. తొలుత టాటా స్టీల్‌లో చిరుద్యోగిగా చేరిన ఆయన గ్రూపులోని వివిధ కంపెనీల్లో విభిన్న హోదాల్లో పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ ఇన్‌చార్జిగా.. 1981లో టాటా ఇండస్ట్రీస్ ఛైర్మన్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారు. రెండేండ్లు తిరిగే సరికి 1983లో సాల్ట్ ఇండస్ట్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. తొలిసారిగా అయోడైజ్డ్ ఉప్పును ప్రవేశపెట్టారు. టాటా నామక్ దేశ్ కా నామక్ ప్రచారంతో వినియోగదారులను విశేషంగా ఆకట్టుకున్నారు. 1991లో జేఆర్‌డీ టాటా నుంచి టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు ఛైర్మన్‌గా ఉన్నారు. మళ్లీ అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక ఛైర్మన్‌గా వ్యవహరించారు. 1962లో టాటా స్టీల్‌లో చేరడం ద్వారా తన వృత్తి జీవితాన్ని రతన్ టాటా ప్రారంభించారు. 1991లో టాటా సన్స్ ఛైర్మన్‌గా జేఆర్‌డీ టాటా వైదొలగారు. రతన్ టాటాను వారసుడిగా ప్రకటించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రతన్ టాటా.. సంస్థను భారీగా విస్తరించారు. పేదవాడి కారైన టాటా నానోతోపాటు టాటా ఇండికా కార్లను మార్కెట్‌కు పరిచయం చేశారు. 2012 డిసెంబరు 28న తన 75వ పుట్టిన రోజునాడు టాటా సన్స్ ఛైర్మన్ పదవి నుంచి రతన్ టాటా వైదొలగారు. సైరస్ మిస్త్రీని ఛైర్మన్ చేశారు. టాటా గ్రూప్ ఛైర్మన్‌గా21 ఏళ్లపాటు రతన్ టాటా పని చేశారు. గ్రూప్‌ను భారీగా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడు. ఆయన హయాంలో గ్రూప్ ఆదాయం 40 రెట్లు, లాభాలు 50 రెట్లు పెరిగాయి. 2016 అక్టోబరు 24వ తేదీన మిస్త్రీని తొలగించి మళ్లీ రతన్ టాటా, టాటా గ్రూప్‌నకు తాత్కాలిక ఛైర్మన్ అయ్యారు. 2017 జనవరి 12వ తేదీన నటరాజన్ చంద్రశేఖరన్‌ను గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్ ఛైర్మన్‌గా నియమించారు. అప్పటి నుంచి రతన్ టాటా గ్రూప్ గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. పదవీ విరమణ తర్వాతా రతన్ టాటా వ్యాపారంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన వ్యక్తిగత హోదాలో 30 అంకుర సంస్థల్లో పెట్టుబడులు పెట్టారు. అందులో ఓలా ఎలక్ట్రిక్, పేటీఎం, స్నాప్‌డీల్, లెన్స్‌కార్ట్, జివామే వంటివి ఉన్నాయి. దేశంలో ఆర్థిక సంస్కరణల సమయంలో టాటా గ్రూపును రతన్ టాటా పునర్వ్యవస్థీకరించారు. అదే సమయంలో స్థానికంగా రూపొందించిన టాటా నానో, ఇండికా కార్లను విడుదల చేసి, సంచలనం సృష్టించారు. అంతర్జాతీయంగానూ టాటా గ్రూపును విస్తరించడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. ఆంగ్లో–డచ్ స్టీల్ కంపెనీ కోరస్‌ను టేకోవర్ చేశారు. బ్రిటిష్ వాహన దిగ్గజం జాగ్వార్ ల్యాండ్ రోవర్‌ను కొనుగోలు చేశారు. బ్రిటిష్ టీ కంపెనీ టెట్లీనీ కొన్నారు. 991లో 5.7 బిలియన్ డాలర్లుగా ఉన్న టాటా గ్రూపు సంపదను 2016 నాటికి 103 బిలియన్ డాలర్లకు చేర్చడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. తన 25 లిస్టెడ్ కంపెనీల ద్వారా టాటా గ్రూప్ 2024లో రూ.85,510 కోట్ల లాభాలను ఆర్జించింది.

# ఉద్యోగులంటే అమిత ప్రాణం

**వారి సంక్షేమానికి వెనక్కి తగ్గని వైనం**

**ముంబై దాడుల సందర్భంగా అండగా నిలిచిన రతన్**



ముంబై : ముంబయిలోని తాజ్ హోటల్‌లో 2008లో ఉగ్రదాడి జరిగింది. ఆ సమయంలో రతన్ టాటా చూపించిన ఉదారత ఎంతో గొప్పది. హోటల్ సిబ్బందితోపాటు బాధితులుగా మారిన వారందరికీ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. దానికి కట్టుబడి ఉన్నారు. వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించే క్రమంలో ఆయన ఎప్పుడూ భారతీయ విలువలు, సంస్కృతిని విస్మరించలేదు. భారతీయుడిగా గర్వపడుతూ.. ఆధునిక వ్యాపారంలోనూ ప్రపంచంతో పోటీ పడ్డారు. ద్యోగుల పట్ల ఆయన ఎంతో శ్రద్ధ చూపేవారు. సంక్షోభ సమయాల్లో ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడేవారు. టాటా స్టీల్‌లో కంపెనీలో పనిచేసే ఉద్యోగులు మరణించినప్పుడు వారి కుటుంబ బాధ్యత తీసుకున్నారు. రక్తపోటు స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవడం తో మూడు రోజుల క్రితం ముంబైలోని బ్రీచ్‌క్యాండీ ఆస్పత్రిలో చేరిన రతన్ టాటా ఆరోగ్య పరిస్థితి విషమించి.. బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. తన ఆరోగ్యంపై సోషల్ మీడియాలో ఆందోళన వ్యక్తం కావడంతో.. 'నేను బాగానే ఉన్నా.. ఆందోళన వద్దు' అంటూ ప్రకటన చేసిన మూడు రోజులకే ఆయన కన్నుమూశారు. ఇక వ్యాపార రంగంతోపాటు దాతృత్వంలో ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్రం పలు ప్రతిష్టాత్మక అవార్డులు ప్రదనాం చేసింది. 2000 ఏడాదిలో రతన్ టాటాకు కేంద్రం పద్మభూషణ్, 2008లో పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక రతన్ టాటాకు ఇటీవల ప్రతిష్టాత్మక 'పీవీ నర్సింహారావు స్మారక అవార్డు' లభించింది. సామాజిక సంక్షేమం, మానవతా దృక్పథంతో అసాధారణ అంకిత భావం ప్రదర్శించిన వారికి మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు పేరిట స్మారక పురస్కారం అందజేస్తారు. ఈ ఏడాది మార్చిలో రతన్ టాటా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రతన్ టాటా.. మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉద్యోగరత్న అవార్డును కూడా అందుకున్నారు. గతేడాది ఆగస్టులో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ రతన్ టాటా నివాసంలో ఉద్యోగ రత్న అవార్డుతో ఆయన్ని సత్కరించారు. మహారాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా 'ఉద్యోగ రత్న' అవార్డును తీసుకువచ్చింది. విశిష్ట వ్యక్తులకు ఇచ్చే మహారాష్ట్ర భూషణ్ అవార్డు మాదిరిగానే రతన్ టాటాను ఉద్యోగ రత్న అవార్డుతో సత్కరించింది. రతన్ టాటా సేవా గుణంలో అత్యున్నతుడు. వేల కోట్ల రూపాయలు విరాళాలు ఇచ్చిన పారిశ్రామికవేత్తల్లో రతన్ టాటా ఒకరు. టాటా ట్రస్టుల కింద వ్యక్తిగత స్థాయిలో రూ.లక్షల విరాళాలు అందించారు. ఆరోగ్య రక్షణ, విద్య, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలకు భారీగా విరాళాలు అందించారు. పెంపుడు జంతువుల కోసం రూ.165 కోట్ల వ్యయంతో టాటా ట్రస్ట్ స్మాల్ యానిమల్ హాస్పిటల్ నిర్మించారు. 1970లలోనే సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ హాస్పిటల్, మెడికల్ కాలేజీని ప్రారంభించారు. ఆయన టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత సేవా కార్యక్రమాలను మరింత విస్తరించారు. కరోనా మహమ్మారిపై పోరు కోసం రూ.1500 కోట్ల భూరి విరాళం ప్రకటించారు.


## సాదాసీదా జీవితం రతన్‌టాకే సొంతం

**సింప్లిసిటీకి దగ్గరగా ఆయన నివాసం**

ముంబై : దేశ చరిత్రలో అక్టోబర్ 9 ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎందుకంటే వేల కోట్లు, వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్వహించిన రతన్ టాటా లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. మీకు అవకాశాలు వస్తాయని ఎదురుచూడ కండి, మీ స్వంత అవకాశాలను సృష్టించుకోండి అంటూ టాటా గ్రూప్ సామ్రాజ్యాన్ని విస్తరించిన అసామాన్యుడు రతన్ టాటా. రతన్ టాటా ఎలాంటి శ్రమైకజీవుడో తెలియడానికి రతన్ టాటా నోటి నుండి ఈ ఒక్క మాట చాలు. రతన్ టాటా కంపెనీ టాటా మోటార్స్ ప్రపంచంలోనే అత్యంత విలాసవంతమైన కార్లలో ఒకటైన 'జాగ్వార్', 'ల్యాండ్ రోవర్'లను తయారు చేస్తోంది. ప్రపంచంలో ఏ కారునైనా కొనగలిగేంత సంపద అతని వద్ద ఉంది. కానీ ఆయన చివరి రోజుల్లో ఎప్పుడూ నానో కారులో ప్రయాణించారు! కొన్ని రోజుల క్రితం, అతను ఆసుపత్రిలో చేరినట్లు వార్తలు రావడంతో, ప్రజలు అతని మరణంపై ఊహాగానాలు వెల్లువెత్తాయి. అయితే ఆయనే స్వయంగా తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ఖండించారు. ఆ తర్వాత అదే నిజమైంది. అనుహ్యంగా ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. దాదాపు 3 దశాబ్దాల పాటు టాటా గ్రూపునకు నేతృత్వం వహించిన రతన్ టాటా తన చివరి క్షణాలను 'బక్తవార్' అనే ఇంట్లో గడిపారు. ఈ ఇంటిని ఒక్కసారి చూస్తే, ఇందులో ఐశ్వర్యం జాడ కనిపించదు. రతన్ టాటా ఇల్లు ముంబైలోని కొలాబా ప్రాంతంలో ఉంది. 'భక్తవర్' అంటే అదృష్టాన్ని తెచ్చేవాడు. ఇది రతన్ టాటా జీవితాంతం వర్తిస్తుంది.

## సూర్యప్రభ వాహనంపై బద్రి నారాయణుడి అలంకారంలో మలయప్పస్వామి దర్శనం

తిరుమల : తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మలయప్పస్వామి గురువారం బద్రి నారాయణుడి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాతని అర్చకులు తెలిపారు. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని వెల్లడించారు. ఈ సందర్భంగా వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటా లతో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహ లంగా జరిగింది. ఈరోజు రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై మలయప్పస్వామి ఊరేగుతారని వివరించారు. వాహన సేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయం స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామల రావు దంపతులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు, భక్తులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మికం

## శ్రీ శక్తి యూత్ ఆధ్వర్యంలో

# ఘనంగా పదవ వార్షికోత్సవం

**అన్నదాన కార్యక్రమం నిర్వహించిన శ్రీ శక్తి యూత్ అసోసియేషన్ - ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కొత్త స్రవంతి కిషోర్ గౌడ్**

**బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ ఇంద్ర నగర్ కాలనీలో దేవి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శక్తి యూత్ ఆధ్వర్యంలో సరస్వతి దేవి అవతారంలో పదో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలందరిపైన అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ పద్మ రాములు, 14 డివిజన్ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గుప్తా, శ్రీ శక్తి యూత్ సభ్యులు జక్కా ప్రవీణ్, అరుణ్ కుమార్, ఎనగందుల రాములు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.







## నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

### ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సేవలను ప్రారంభించం





**పెద్దపల్లి, అక్టోబర్ 10 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నుండి ప్రారంభమై ఓదెల మండలంలో రూపునారాయణపేట, శానగొండ, పోత్కపల్లి గ్రామాల మీదుగా సుల్తానాబాద్, జమ్మికుంట వరకు బస్సు రవాణా సదుపాయాన్ని గురువారం రోజున ఉదయం స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ముందుగా గ్రామానికి విచ్చేసినఎమ్మెల్యే విజయరమణ రావుకి గ్రామస్తులు, నాయకులు పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు.గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూరాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం రేవంత్ సర్కార్ తోనే సాధ్యమైందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. రూపునారాయణపేట, గొల్లపల్లి గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేదని ప్రజలు నా దృష్టికి తీసుకురాగా హుజురాబాద్ డిపో మేనేజర్ తో మాట్లాడి జమ్మికుంట గుంపుల మీదుగా ఇందుర్తి, బయమ్మపల్లి, శానగొండ, గొల్లపల్లి, రూపునారాయణపేట మీదుగా పాత్కపల్లి, మడక కనగర్తి మీదుగా సుల్తానాబాద్, కరీంనగర్ బస్టాండుకు చేరుకుంటుందన్నారు. బస్సు సౌకర్యాన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దసరా తర్వాత రూపునారాయణపేట, బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోని రెండు సంవత్సరాలలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటామని తెలిపారు. రూపునారాయణపేట, గొల్లపల్లి మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ పై ఫ్లైఓవర్ నిర్మాణానికి అధికారులు సర్వే నిర్వహించారని త్వరలోనే ఫ్లైఓవర్ పనులు ప్రారంభం అవుతుందన్నారు. మారుమూల గ్రామాల్లోని ఉన్న ప్రజలందరికీ రవాణా సౌకర్యం సులభతరం చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ప్రారంభించిన నూతన బస్సులో మొదటి టికెట్ తీసుకొని కొంత దూరం ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోమం

**కమలాపూర్ ది క్రైమ్ న్యూస్ :** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున మండపాలకు చేరుకున్నారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని ఉప్పల్ గ్రామంలోని రుద్రా యూత్ దుర్గాదేవి హోమం నిర్వహించడం జరిగింది. హోమాన్ని పండితులు హరీష్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హోమం అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వెంగళ సాయి, పంజాల రాజేష్, బొజ్జ సత్య, పంజాల చందు, పంజాల గౌతమ్,బొనగాని జేశ్వంత్, బొజ్జ నవదీప్,రాజు,వరుణ్ సాయి,ప్రణయ్, అభిరామ్,రణధీర్ అఖిల్ పాల్గొన్నారు.




# సింగరేణి ఓసి.3 ప్రాజెక్టులో చండీ యాగం



**యైటింక్లయిన్ కాలని. (క్రైమ్ న్యూస్):** శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సింగరేణి రామగుండం రెండవ డివిజన్ ఓసీపీ.3 ప్రాజక్ట్ మైసమ్మ తల్లి ఆలయంలో గురువారం దుర్గా అమ్మవారి చండీ యాగం, తీర్థ ప్రసాద అన్నదానం జరిగింది. ప్రాజక్ట్ యాజమాన్యం సహకారంతో ఆలయకమిటి ఆద్వర్యంలో ఉదయం ఇటీవలే నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రాజక్ట్ అధికారి ఎన్.మధుసూదన్, మేనేజర్ భరత్ కూమార్, సేఫ్టీ అధికారి పాపయ్య, కమిటీ సభ్యులు జిగురు రవీందర్, భూమన్న, వేంకటేశ్వర్లు దంపతులు హాజరు కాగా, అర్చకులు అమ్మవారి చండీ యాగం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అతిథులుగా హాజరైన డివిజన్ జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ, ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి వి. సీతారామయ్య, హెచ్ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్ అహమ్మద్, బిఎంఎస్ అధ్యక్షులు వై. సత్తయ్య, ప్రాజెక్టు అధికారి, నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ప్రకాష్, కె. రాజారత్నం, రాజయ్య, సాదరి రమేష్, తిరుపతి రెడ్డి, ఐఎన్టీయూసి డివిజన్ ఉపాధ్యక్షులు కె. సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి, కొంగర రవీందర్, ఆకుల రాజయ్య, టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షులు ఐలి. శ్రీనివాస్, బిఎంఎస్ నాయకులు మాదాసి రవీందర్, గట్టు శ్రీనివాస్, హెచ్ఎంఎస్ నాయకులు డి. రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి ఆగస్ట్ 10 (ది క్రైమ్ న్యూస్):** దసరా నవరాత్రుల సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, కార్యదర్శి ఆర్.రామచంద్ర రావు, కమిటీ సభ్యులు జి.ప్రసాద్, ఎస్.శ్రీధర్ రావు, వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ తదితరులు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ వెళ్లి మర్యాదపూర్వకంగా సీ.ఐ ముత్తు, ఎస్సై రామకృష్ణ, ఎస్సై దీక్షితలను కలిసి శాలువాలతో సన్మానించి, స్వీట్లు అందజేసి అధికారులతో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మవారి పుజల్లో పాల్గొన్న జనసేన పార్టీ నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్





**కూకట్‌పల్లి అక్టోబర్ 10 (ది క్రైమ్ న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్ లోని కనకదుర్గ, నాగదేవతా సహిత పోచమ్మ దేవాలయం కమిటీ సభ్యుడు, జనసేన పార్టీ నాయకుడు బండారి ప్రసన్నాంజనేయులు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ బుధవారం సాయంత్రం జరిగిన అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వార్ల కృపా కటాక్షాలు మనందరి పై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. పూజా కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, మోహన్, పసుపులేటి ప్రసాద్, సూర్య, పులగం సుబ్బు, దేవాలయ కమిటీ సభ్యులు పద్మారావు, ఏడుకొండలు, ఎం.శ్రీనివాస్, నాగేశ్వరరావు, పి. శ్రీను, ఎస్. వెంకటేశ్వరరావు, జి . ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులు జర్నలిస్టులు



**లక్షెట్టిపేట, అక్టోబర్ 9(క్రైమ్ న్యూస్):** ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారదులుగా ఉంటూ ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటేవారు జర్నలిస్టులని తెలంగాణ గిరిజన అర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్నిబుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర గొప్పదని,సమాజంలో ఉన్న సమస్యలను వెలికి తీయడం లో ముందుంటారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్సెటిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేంచంద్,తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడివో జాగర్లమూడి ప్రసాద్, ఎస్సై ఉదయ్ కిరణ్, మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గడ్డం త్రిమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య,లయన్స్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదంషెట్టి మల్లికార్జున్, కొండు జనార్ధన్, పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షుడు రావనవేణి రవి,పిఆర్టియు తెలంగాణ మండల అధ్యక్షుడు పానుగంటి లచ్చయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగర్సి రాజేశ్వర్ రావు,మార్కెట్ కమిటి డైరెక్టర్ కట్కూరి రాజన్న,అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు చెన్నవేని బానుప్రసాద్,వివిధ కుల,ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పాముకాటుకు వ్యక్తి మృతి

**ధర్మారం, అక్టోబర్ 10 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన చెన్నూరి ఆశయ్య (54) పాముకాటుకు గురై మరణించాడు ఎస్ ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం ఆశయ్య తన అన్న లచయ్య యొక్క గడ్డికుప్ప నుండి గడ్డి తీసేక్రమంలో పాముకాటుకు గురై మరణించినట్లు అశయ్య కొడుకు అఖిల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



# మంథనిలో అమ్మవారి ఊరేగింపు

## విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులు - దుర్గాదేవిని ఎలా ప్రసన్నం చేసుకోవాలి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** ఆశ్వయుజమాసం శుక్ల పక్షం ప్రతిపాద తేదీ అక్టోబర్ 3వ తేదీ మధ్యాహ్నం 12:19 గంటలకు ప్రారంభమయిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 11న ముగియనున్నాయి. కొన్ని పంచాంగం ప్రకారం ఈసారి అష్టమి - నవమి తిథి రెండూ అక్టోబర్ 11 న వస్తున్నందున ఈనెల 12న నవమి తిథి పూజకు అనుకూలమైన సమయం గా నిర్ధారించారు. దసరా పండగ ఉదయం తిథిలో జరుపుకుంటారు కనుక 2024 శరన్నవరాత్రి ఉత్సవాలు 9 రోజులు కాదు మొత్తం10 రోజులు జరుపుకోనున్నారు. అమ్మలగన్నయమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ, చాల బెద్దమ్మ, సురారులమ్మ, కడుపారడి బుచ్చినయమ్మ, దన్నులోనమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడి యమ్మ దుర్గ, మాయమ్మ, కృపాబ్ధి ఇచ్చుట మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్ అంటూ భక్తులు పూజించనున్నారు.పితృపక్షాలు ముగిసిన వెంటనే శరన్నవరాత్రులు మొదలు శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. ఈ నవరాత్రుల్లో 9 రోజుల పాటు దుర్గాదేవి అవతారాలైన తొమ్మిది మంది దేవతలను పూజిస్తారు. అమ్మవారి పేరుతో ఉపవాసం ఉంటారు. హిందూ మతంలో ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఈసారి నవరాత్రులు 03 అక్టోబర్ 2024 నుంచి ప్రారంభంకానున్నాయి. నవరాత్రి ఉత్సవాలు 9 రోజుల పాటు జరుపుకోవడం సాంప్రదాయం. అయితే ఈసారి మాత్రం నవరాత్రి ఉత్సవాలను 0 రోజుల పాటు జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నవరాత్రులు 9 కాదు 10 రోజులు ఎందుకు జరుపుకుంటున్నారో తెలుసుకుందాం.

**నవరాత్రులు ఎప్పుడు ప్రారంభమవుతాయంటే?...** నవరాత్రులు ఆశ్వయుజమాసంలోని శుక్ల పక్షం ప్రతిపాద తేదీ నుండి ప్రారంభమవుతాయి. నవరాత్రులు 11 అక్టోబర్ 2024 వరకు కొనసాగనున్నాయి. విజయదశమి పండుగ అక్టోబర్ 12 న జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు దుర్గాదేవిని శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయనీ, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిదాత్రిగా తొమ్మిది రూపాలను పూజిస్తారు. వారి పేర్లతో ఉపవాసం ఉంటారు. దీని తరువాత పదవ రోజున చెడుపై మంచి విజయం సాధించిన గుర్తుగా దసరా వేడుకను జరుపుకుంటారు.

**మంథని పురవీరుల గుండా అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గురువారం పట్టణ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. పురవాసులు అమ్మవారికి మంగళ హారతులు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి వీధిలోను ఉట్టిని కొట్టి అమ్మవారి ఘనంగా స్వాగతం పలికారు. పాత పాటలు నృత్యాలతో, కోలాటాలతో భక్తులు హోరెత్తించారు. అనంతరం మామ వారి ఉత్సవ విగ్రహానికి రావులచెరువులో స్నానం చేయించడం భక్తుల దర్శనార్థం ఆలయంలో ఉంచడం జరిగింది.



# జర్నలిస్టుల హక్కుల సాధనే డిజేఎఫ్ ప్రధాన లక్ష్యం

- ఘనంగా డీజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..
- డిజేఎఫ్‌తోనే జర్నలిస్ట్‌లపై కేసులు తగ్గుముఖం..
- రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దేవి రాజలింగు..

**ఎండపల్లి,అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డీజేఎఫ్ (డెమోక్రాటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను డి జే ఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షుడు మోటపలుకుల వెంకట్ సూచనతో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజేఎఫ్ ముఖ్య అతిథిగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దేవి రాజలింగు హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...డి జే ఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాలతో , రాష్ట్ర అధ్యక్షుడు మోటపలుకుల వెంకట్ నేతృత్వంలో యూనియన్లకు అతీతంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పెద్ద పత్రికలు చిన్న పత్రికలు అంటూ బేధాలు లేకుండా చూడాలనే ముఖ్య ఉదేశ్యంతో స్థాపించబడినదే మనసాని కృష్ణారెడ్డి ఆలోచనల రూపమే డి జే ఎఫ్ యూనియన్ ని అన్నారు. నేడు డి జే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమలతో అక్రమ కేసులు తగ్గుముఖం పట్టాయని హర్షం వ్యక్తం చేశారు. అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఇండ్లు, ఇంటినిర్మాణనీకై స్థలాలు ఇవ్వాలని అక్రిడేషన్ ప్రామాణికం కాదని, జర్నలిస్ట్ ల ఐక్యతతో ప్రభుత్వనికి గుర్తు చేయడమేడి జే ఎఫ్ లక్ష్యమని అన్నారు. జర్నలిస్టులకు సంస్థ ఇచ్చిన యాజమాన్యం ఐడి కార్డ్ ప్రామాణికం జర్నలిస్టును గుర్తించడానికి వర్కింగ్ జర్నలిస్టులందరికీ డిజేఎఫ్ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ ముందు ఉంటుందని తెలిపారు. పాత్రికేయులందరికీ ఈ సందర్భంగా డీజేఎఫ్ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిజేశారు. నాలుగు సంవత్సరాల క్రితం తెలంగాణ పోరగడ్డ ఉద్యమాల గడ్డ కరీంనగర్ కళా భవన్ లో అక్షర యోధులు డి జే ఎఫ్ వ్యవస్థాపకులు మనసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్ మేధస్సు నుండి వెలుబడి తెలంగాణ జిల్లాలకు రూపాంతరం చెందిందని, ఈ సంఘం ముఖ్య ఉదేశ్యం చిన్న, పెద్ద తారతమ్యాలు లేకుండా అక్రిడెషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, పాత్రికేయులు ఎంసాని రమేష్, బండి శ్రీధర్, బేక్కం హరికృష్ణ, బచ్చలి నర్సయ్య, రవికాంటి గట్టయ్య, పరకాల మనోజ్, పిట్టల స్వరూప, వైద్య సతీష్, సురేష్, సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల్ ఉప్పల్ గ్రామంలో భారీ వర్షం కురుస్తుంది వర్షాన్ని సైతం లెక్క చేయకుండా మహిళలు బతుకమ్మలు తీసుకొని చెరువు కట్ట వద్దకు చేరుకుంటున్నారు కాగా  కొంతమంది ఆడపడుచులు బతుకమ్మను పెట్టి ఆడుతున్నారు. కమలాపూర్ ది క్రైమ్ న్యూస్

## భోజనాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఆర్.జి-త్రీ  జి.ఎం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించినందుకు గాను ఈ నెల 11 న రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో సింగరేణి సంస్థ ప్రస్తుత స్థితి గతులు, భవిష్యత్తు ప్రణాళికపై నిర్వహించనున్న అవగాహన కార్యక్రమంతో పాటు, ఏరియాలో పని చేస్తున్న ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు భోజనాల ఏర్పాట్లపై రామగుండం-త్రీ  ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం నిర్వహించనున్న అవగాహన కార్యక్రమం, భోజనాల ఏర్పాట్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. భోజనాలకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎవరికీ ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి,కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు

### రతన్ టాటా మరణం పారిశ్రామిక

## రంగానికి, దేశానికే తీరని లోటు

### - బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, నాగినేని జగదీశ్వరరావు



**ముత్తారం.అక్టోబర్.10.(ది క్రైమ్ న్యూస్):** ప్రముఖ పారిశ్రామిక వేత్త,మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముత్తారం మండల మాజీ డైరెక్టర్,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నాగినేని జగదీశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. వారి మరణం పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు.రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని నాగినేని జగదీశ్వర్ రావు పేర్కొన్నారు.టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా కరోనా సమయంలో ఎన్నో కోట్ల రూపాయలు కూడా భారతదేశానికి సాయం చేసి ఎనలేని సేవలు అందించారని,దేశంలోని యువతకు విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు తెలంగాణ..

- సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైన ప్రణవ్
- నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ,విజయదశమి శుభాకాంక్షలు
- బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్
- మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ప్రణవ్
- వర్షంలోను బతుకమ్మ వేడుకలతో ఉత్సాహంగా గడిపిన మహిళలు



**జమ్మికుంట అక్టోబర్ 10 (ది క్రైమ్ న్యూస్):** ప్రకృతికి మానవాళి మనుగడకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని కాంగ్రెస్ పార్టీ హుజురా  నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా వివిధ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను ఆసక్తిగా తిలకించారు.మహిళలకు బతుకమ్మ,విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతీ సంవత్సరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని,మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని పూలను దేవుళ్ళుగా కొలిచే సంస్కృతి ప్రపంచంలో ఎక్కడా లేదని ఇలాంటి సంస్కృతి తెలంగాణలోనే ఉందని అన్నారు.హుజురాబాద్,జమ్మికుంట పట్టణాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.బతుకమ్మ వేడుకల్లో వరణుడు నేను సైతం అంటూ తన జల్లులతో మహిళల వేడుకలకు ఉత్సాహాన్ని కలిగించగా,అటు ప్రణవ్,ఇటు వరణుడి రాకతో బతుకమ్మ ప్రాంగణమంతా సంబరాలతో మారు మోగింది. ఈ సందర్భంగా ఆయన వెంట జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న - కోటి, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సుంకరి రమేష్, కౌన్సిలర్లు మేడిపల్లి రవీందర్, దేశిని సదానందం లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.



**ముత్తారం.అక్టోబర్.10.(ది క్రైమ్ న్యూస్):**ముత్తారం మండలంలో గ్రామ గ్రామాన సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఆటపాటలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కోలాటాలతో పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల సమ్మె.. కార్మికుల ధర్నా..



కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో త్రాగునీటి కోసం స్థానిక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకులు మద్దెల రవి మాట్లాడుతూ ఎల్ అండ్ టి కంపెనీ లో 600 మంది కార్మికులు పనిచేస్తున్నారని మిషన్ భగీరథ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దసరా పండుగ సైతం పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్మిక సంఘం నాయకులు రేపాకుల శ్రీనివాస్ ఉబ్బన వేణుబాబు నారాయణ సిఐటియు కార్మిక సంఘం నాయకులు రాంబాబు అమరనేని కృష్ణ, అనుమోలు రామారావు వెంకయ్య కార్మికులు పాల్గొన్నారు

**ది క్రైమ్ న్యూస్ ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10)** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని మిషన్ భగీరథ పథకం వద్ద కార్మికుల వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలు వేతనాలు చెల్లించాలని హెడ్ వర్క్ వద్ద నీటి సరఫరా బంద్ చేసి మిషన్ భగీరథ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు దీంతో 12 మండలాలకు త్రాగునీటి సరఫరా బంద్ అయింది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 600 మంది



# సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైన ప్రణవ్

**కమలాపూర్ ది క్రైమ్ న్యూస్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సంస్కృతి,సాంప్రదాయాలకు పుట్టినిల్లు తెలంగాణ. అని. నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ,విజయదశమి శుభాకాంక్షలు.బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్, మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ప్రణవ్ వర్షంలోను బతుకమ్మ వేడుకలతో ఉత్సాహంగా గడిపిన మహిళలు. ప్రకృతికి మానవాళి మనుగడకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా వివిధ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను ఆసక్తిగా తిలకించారు.మహిళలకు బతుకమ్మ,విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతీ సంవత్సరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం సంతోష కరంగా ఉందని,మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని తీరొక్క పూలను దేవుళ్ళుగా కొలిచే సంస్కృతి ప్రపంచంలో ఎక్కడా లేదని ఇలాంటి సంస్కృతి తెలంగాణలోనే ఉందని అన్నారు.హుజురాబాద్,జమ్మికుంట , కమలాపూర్ పట్టణాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.బతుకమ్మ వేడుకల్లో వరణుడు నేను సైతం అంటూ తన జల్లులతో మహిళల వేడుకలకు ఉత్సాహాన్ని కలిగించగా,అటు ప్రణవ్,ఇటు వరణుడి



రాకతో బతుకమ్మ ప్రాంగణమంతా సంబరాలతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం వోడితల ప్రణవ్ తో పాటు తావుటం రవీందర్, చరణ్ పటేల్, బాలసాని రమేష్ గౌడ్, డాక్టర్ మౌటం కుమార్ స్వామి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

పెద్దపల్లి, అక్టోబర్ 10 ( ది క్రైమ్ న్యూస్ ) బతుకమ్మ అనే మాట వినగానే ముందుగా మనకు గుర్తుకు వచ్చేది పూలు, నైవేద్యాలు. తొమ్మిది రోజులు జరుపుకునే ఈ పండుగ వేడుకలో ఒక్క రోజు మినహా మిగిలిన ఎనిమిది రోజులు ఒక్కో రకమైన నైవేద్యం సమర్పిస్తారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. ఈ పాటలోనే ఎంతో అర్థం ఉంది. ఉయ్యాలలో పిల్లల్ని ఉంచి, ఆడిస్తాం. అలాగే బతుకమ్మను కూడా.. అపురూపంగా చూసుకుంటూ.. ఆడిపాడుతూ.. అమ్మను సంతోషపెట్టడం అనిర్వచనీయ సంస్కృతి. తెలంగాణ లో మహిళలు, ఆడపడుచులూ అందరూ చేసి, అద్భుతంగా వేడుకలు నిర్వహించారు పువ్వులతో పూజించడం కాకుండా, పువ్వులనే పూజించే అరుదైన, అపురూపమైన పండగ బతుకమ్మ. విభిన్నమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే గొప్ప వేడుక మన బతుకమ్మ పండుగ.రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి. గత ఎనిమిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులందరూ భక్తిశ్రద్ధలతో, ఆటపాటలతో సంబురంగా జరుపుకున్న బతుకమ్మ పండగ... నేడు తొమ్మిదవ రోజుకు చేరుకుంది. తెలంగాణ మహిళలకు, ఆడపిల్లలకు ఎంతో ప్రీతిపాత్రమైన సద్దుల బతుకమ్మ పండుగ నేడు.బతుకమ్మ పాటలతో, కోలాటాలతో రాష్ట్రవ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రజలందరూ వైభవోపేతంగా జరుపుకోవాలని ఆశిస్తూ... తెలంగాణలో బతుకమ్మ సంబురాలు చివర రోజుకు వచ్చేశాయి. ఈరోజు సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోనున్నారు తెలంగాణ ఆడపడుచులు. తొలిరోజు (అక్టోబర్ 2) ఎంగిలిపూల బతుకమ్మతో సంబురాలు మొదలయ్యాయి. అప్పటి నుంచి ప్రతీరోజు ఒక్కో పేరుతో బతుకమ్మను పేర్చుతూ నైవేద్యాలు సమర్పించారు మహిళలు. అలాగే బతుకమ్మ చుట్టూ తిరిగి ఆడి పాడారు. ఆపై బతుకమ్మను నిమజ్జనాలు చేయడం.. నైవేద్యాల పంపకం, వాయినాలు ఇచ్చిపుచ్చుకోవడం జరిగింది. ఇక చివరి రోజు సద్దుల బతుకమ్మ అని పిలుచుకుంటారు. ముందు ఎనిమిది రోజుల బతుకమ్మ వేడుకల కంటే ఈరోజు సద్దుల బతుకమ్మను ఎంతో విశేషంగా జరుపుకుంటారు. చాలా పెద్ద పెద్ద బతుకమ్మలను పేరుస్తారు. అలాగే పసుపుతో తయారు చేసిన గౌరమ్మను బతుకమ్మ వద్ద ఉంచుతారు. ఈరోజు పలు రకాల నైవేద్యాలను సమర్పిస్తారు. సద్దుల బతుకమ్మ రోజు ఏం చేస్తారు.. ఎన్ని రకాల నైవేద్యాలు సమర్పిస్తారు.. పలువురు చాలా పెద్ద బతుకమ్మ చేసేందుకు రంగురంగుల కాగితాలను కూడా ఉపయోగిస్తుంటారు. ఎవరికి తోచిన విధంగా వారు బతుకమ్మను పేరుస్తారు. ఈ తొమ్మిది రోజుల పాటు ప్రతీ రోజు



ఒక్కో వరుసన పెంచుకుంటూ పోయిన మహిళలు.. ఈరోజు మాత్రం చాలా ఎత్తున బతుకమ్మను పేర్చేందుకు సిద్ధపడతారు. తీరొక్క పువ్వుతో బతుకమ్మను తయారు చేస్తారు. ఆ తరువాత పసుపుతో గౌరమ్మను చేసి బతుకమ్మ వద్ద ఉంచుతారు. తయారు చేసిన బతుకమ్మను దేవుడి మందిరంలో ఒక పీట వేసి దానిపై పసుపు, కుంకుమతో ముగ్గువేసి అక్కడ బతుకమ్మను ఉంచుతారు. ఆపై అగరొత్తులు వెలిగిస్తారు. అనంతరం తయారు చేసిన ఐదు రకాల నైవేద్యాలను గౌరమ్మకు సమర్పిస్తారు. 9 రకాల నైవేద్యలు పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ అన్నం, కొబ్బరన్నం, నువ్వులన్నం నైవేద్యంగా సమర్పిస్తారు. కొన్ని ప్రాంతాల్లో మలీద ముద్దలను నైవేద్యంగా సమర్పిస్తారు. మలీద ముద్దలు అంటే గోధుమ పిండితో చపాతీలు చేస్తారు. ఆపై చపాతీలను ముక్కలుగా చేసి బెల్లం, సోంపు వేసి బాగా కలిపి వాటిని ముద్దలుగా కడతారు. ఈ పదార్థాన్నే మలీద ముద్దలు అని పిలుస్తారు. సాయంత్రం వేళ ఇంటి ముందు కల్లాపి చల్లి, ఎర్రమట్టితో అలికి పెద్ద పెద్ద ముగ్గులు వేస్తారు. దానిపై తాము సిద్ధం చేసిన బతుకమ్మ, గౌరమ్మ, నైవేద్యాలను ఉంచుతారు. చుట్టుపక్కల మహిళలంతా కలిసి బతుకమ్మ చుట్టూ ఆడి పాడతారు.బతుకమ్మకు సంబంధించి ఎన్నో పాటలు పాడతారు. ఒక్కో ఇంటి ముందు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ ఆడి పాడతారు. ఆపై మహిళంతా కలిసి బతుకమ్మను తీసుకుని దగ్గరలోని చెరువు, నదిలో నిమజ్జనం చేస్తారు. చెరువులో నీటిని తీసుకుచ్చి మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు. ఈ సమయంలో కూడా ప్రత్యేకమైన పాటలు పాడతారు మహిళలు. ఆపై నైవేద్యాలను పంచిపెడతారు. ఇంతటితో సద్దుల బతుకమ్మ సంబురాలు ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు అత్తవారింటి నుంచి పుట్టింటి వచ్చి మరీ బతుకమ్మలను పేర్చుతూ కన్నవారితో, తోటబుట్టిన వారితో ఆనందాలను పంచుకుంటూ బతుకమ్మ సంబురాల్లో పాలుపంచుకుంటారు.



## చెరుకుమల్లి సీతయ్య మృతికి నున్నా నాగేశ్వరరావు నివాళులు



**ది క్రైమ్ న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10)** ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందిన చెరుకుమల్లి సీతయ్య చిత్రపటానికి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి చెందిన చెరుకుమల్లి సీతయ్య వైరా ఐఎంఎల్ డిపోలో సేల్స్ రిప్రజెంటేటివ్ గా పనిచేస్తూ వైరాలో స్థిరపడ్డారు. సెప్టెంబర్ 28వ తేదీన విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందారు. గురువారం దిశ దిన కార్యక్రమం సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తాల్లపల్లి కృష్ణ, వైరా టౌన్, కొణిజర్ల మండలాల కార్యదర్శులు సుంకర సుధాకర్, చెరుకుమల్లి కుటుంబరావు చెరుకుమల్లి సీతయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. విరితోపాటు వైరా పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు, గొల్లపూడి ప్రకాశరావు, డివైఎఫ్ఐ వైరా డివిజన్ మాజీ కార్యదర్శి వర్మ, పలు రాజకీయ పార్టీల నాయకులు, బంధువులు, స్నేహితులు, తదితరులు నివాళులు అర్పించారు.

## సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి, అక్టోబర్ 10 ( ది క్రైమ్ న్యూస్ )** తెలంగాణ రాష్ట్రంలో పూలను పూజించే గొప్ప సంస్కృతి సాంప్రదాయాలు ఎల్లలు దాటుతూ దేశ విదేశాల్లో కూడా పండగను జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు వద్ద స్థానిక మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు స్థానిక నాయకులతో కలిసి సద్దుల బతుకమ్మ సంబరాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్,పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే సతీమణి పావని





**పెద్దపల్లి, అక్టోబర్ 10 (ది క్రైమ్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో పూలను పూజించే గొప్ప సంస్కృతి సాంప్రదాయాలు ఎల్లలు దాటుతూ దేశ విదేశాల్లో కూడా పండగను జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి సద్దుల బతుకమ్మ సంబరాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సతీమణి పావని వారి కూతురు వైష్ణవి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శివపల్లి గ్రామ మహిళలు, కాంగ్రెస్ మహిళా నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ డివిజన్ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ఊరూరా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి ఆడపడుచులు ఆడి పడి సందడి చేశారు. రం గురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు అటలు ఆడుతూ బతుకమ్మలు ఆడారు. చిన్నారులు, మహిళల కోలాటాల నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఆయా గ్రామాలు, పట్టణంలోని చెరువుల వద్ద మహిళలంతా వలయాకారంలో చేరి ఆడి పాడారు. ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి మానవహారంగా ఏర్పడి పాటలు పాడారు. తర్వాత దగ్గరలో ఉన్న పుష్కరిణి, చెరువులు, కుంటలు, వాగుల్లో నిమజ్జనం చేసారు. పూలనే దేవుళ్లుగా కొలిచే పండగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ నిలుస్తోంది.

# రెండే రెండు ఖర్జూరాలు.. వందలాది లాభాలు

- **డైలీ ఉదయాన్నే తింటే మంచిది**



అల్పాహారంలో ఆరోగ్యకరమైన పదార్థాలను చేర్చుకోవడం చాలా మంచిది. దీనివల్ల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు.. అనారోగ్య సమస్యలు దూరమవుతాయి.. శరీరానికి కూడా చాలా పోషకాలు అందుతాయి.. అలాంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలలో ఖర్జూరాలు ఒకటి.. అల్పాహారంలో ఖచ్చితంగా చేర్చుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి.. ఉదయాన్నే కేవలం 2-3 ఖర్జూరాలను తినడం వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చు. ఇవి రోజంతా మిమ్మల్ని శక్తివంతంగా ఉంచవచ్చు. ఖర్జూరం తినడం వల్ల శరీరం దృఢంగా మారుతుంది. మీకు అవసరమైన పోషకాలు కూడా సులభంగా లభిస్తాయి. కేవలం 2-3 ఖర్జూరాలు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయి.. రెగ్యులర్ గా తింటే శరీరానికి ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకోండి..

**ఖర్జూరాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..**

శరీరానికి శక్తినిస్తాయి: అల్పాహారంలో ఖర్జూరం తింటే శరీరానికి కావలసినంత శక్తి లభిస్తుంది. ఉపవాస సమయంలో ప్రజలు శక్తి కోసం ఖర్జూరాన్ని తింటారు. ఖర్జూరంలో చాలా ఫైబర్ ఉంటుంది. ఇది చాలా కాలం పాటు ఆకలిని దూరం చేస్తుంది. పొటాషియం, మెగ్నీషియం ఉండటం వల్ల, ఖర్జూరాలు మిమ్మల్ని రోజంతా చురుకుగా ఉంచుతాయి. మానసిక ఆరోగ్యం: ఖర్జూరంలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మెదడును ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో సహాయపడతాయి. జ్ఞాపకశక్తి కోల్పోవడం, బుద్ధిమాంద్యం, మానసిక సమస్యలు వంటి మెదడు సంబంధిత వ్యాధులను దూరంగా ఉంచుతుంది. మలబద్ధకం దూరం: ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీనివల్ల ఆహారం సులభంగా పేగుల గుండా వెళుతుంది. ఖర్జూరం తినడం వల్ల మలబద్ధకం, కడుపు ఉబ్బరం కూడా తగ్గు తాయి. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే ఖచ్చితంగా ఖర్జూరాలను మీ ఆహారంలో చేర్చుకోండి. ఇది ప్రేగులకు సంబంధించిన అనేక వ్యాధులను కూడా నయం చేస్తుంది. అంతేకాకుండా పేగులను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మానికి మేలు: ఖర్జూరం తినడం వల్ల చర్మానికి చాలా ప్రయోజనాలు చేకూరుతాయి.. ఖర్జూరంలో యాంటీ-ఆక్సిడెంట్లు, ఫైటోహార్మోన్లు ఉంటాయి. ఇవి వృద్ధాప్య సమస్యను తగ్గిస్తాయి. చర్మం ఎక్కువ కాలం యవ్వనంగా ఉండాలంటే రోజూ ఖర్జూరం తినండి.. ఖర్జూరం చర్మాన్ని ఆక్సిడేటివ్ డ్యామేజ్ నుండి రక్షించడానికి పని చేస్తుంది.

**అంతేకాకుండా నిగారింపును పెంచుతాయి..**

రక్తహీనత దూరం: ఖర్జూరం ఐరన్ కు మంచి మూలంగా పరిగణిస్తారు. దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో రక్తహీనతను దూరం చేసుకోవచ్చు. రోజూ 2 ఖర్జూరాలు తింటే హిమోగ్లోబిన్ మెరుగుపడుతుంది. మహిళలు ముఖ్యంగా ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగం చేసుకోవాలి.



## జలుబు, దగ్గు చిటికెలో మాయం

### వాటిని ఆహారంలో తీసుకోండి

వరుస వర్షాల కారణంగా మనలో అధిక మంది జలుబు, దగ్గు బారిన పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనల్ని మనం రక్షించుకోవడానికి నల్ల మిరియాల ఔషధంగా బలేగా పనిచేస్తుంది. నల్ల మిరియాల్లో యాంటీమైక్రోబయల్, యాంటీ అలెర్జిక్, యాంటీ బాక్టీరియల్, యాంటీ గ్యాస్, డైయూరిటిక్, డైజెస్టివ్ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడంలో కూడా సహాయపడతాయి, జీర్ణవ్యవస్థను, రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. వర్షా కాలంలో మిరియాల కషాయం తాగితే జలుబు, దగ్గు సమస్యల నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుంది. అంతే కాకుండా మిరియాలు తినడం వల్ల గొంతు నొప్పి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. బరువు తగ్గడానికి చాలా మంది రకరకాల ఇబ్బందులు పడుతుంటారు. మీరు కూడా ఊబకాయంతో సతమతమవుతున్నట్లయితే, దాన్ని తగ్గించుకోవడానికి మిరియాలు ఆహారంలో చేర్చుకోవచ్చు. వర్షాకాలంలో కండరాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతుంటే మీ ఆహారంలో మిరియాలు తప్పక చేర్చుకోవాలి. మిరియాలు కీళ్ల నొప్పులు, వాపుల నుండి ఉపశమనాన్ని అందిస్తాయి. మిరియాల్లోని యాంటీ-అలెర్జిక్, ఆర్థరైటిక్ గుణాలు నొప్పి, మంటను తగ్గిస్తాయి.

# హార్ట్ బ్లాక్ అంటే ఏమిటో తెలుసా..?

అవని

- **గుండెపోటు రాకముందే అలర్టవ్వండి..**
- **ఇలాంటి లక్షణాలు కనిపిస్తే..**



గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారిలో 95 శాతం మంది గుండెపోటుతో మరణిస్తున్నారు. వైద్యులు సాధారణంగా గుండెపోటును నిర్ధారించడానికి యాంజియోగ్రఫీని సిఫార్సు చేస్తారు. ఈ పరీక్ష తర్వాత, గుండెలో అడ్డుపడటం (హార్ట్ బ్లాక్) 70, 80 లేదా 90వ శాతంగా నివేదిస్తారు. గుండెలో అడ్డంకులు ఏర్పడితే గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. దీనిని దశల వారిగా విభజిస్తారు. గుండెలోని రక్త నాళాల్లో రక్త ప్రసరణకు అడ్డంకులు ఏర్పడటం, రక్తనాళాలు పూడుకుపోవడం, రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేకపోవడం తదితర కారణాల వల్ల గుండెపోటు వస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**గుండెలో అడ్డుపడటం అంటే ఏమిటి?**

గుండెలో అడ్డుపడటాన్ని అథెరోస్క్లెరోసిస్ అని కూడా పిలుస్తారు. గుండె అడ్డుపడటం మొదటి దశ.. ధమనులలో ఫలకం ఏర్పడటం. కొవ్వు, కొలెస్ట్రాల్, ఇతర పదార్థాలతో తయారైన ఈ ఫలకం ధమనులను తగ్గిస్తుంది. గుండెకు రక్త ప్రసరణను తగ్గించడంతోపాటు.. అడ్డంకిగా మారుతుంది.. 95శాతంగా పేర్కొంటే.. ప్రమాదంలో ఉన్నట్లు అర్థం. ఒక్కోసారి వైద్య అత్యవసర పరిస్థితి కూడా ఏర్పడవచ్చు.. హృదయంలో 95 శాతం హార్ట్ బ్లాక్ అయినప్పుడు.. శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.



**అవేంటో తెలుసుకోండి..**

ఛాతీలో భారంగా అనిపించడం: గుండె ధమనులలో అడ్డుపడినప్పుడు, ఛాతీ బరువుగా అనిపిస్తుంది. ఇది ఛాతీ గట్టిగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఇలా జరిగినప్పుడు చాలా మంది సాధారణం అని అనుకుంటారు. గుండె సక్రమంగా కొట్టుకోలేకపోవడంతో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే సాధారణమైనది కాదని గ్రహించాలి..

**ఛాతీ నొప్పి:** గుండెపోటు విషయంలో, రోగులు తీవ్రమైన ఛాతీ నొప్పిని అనుభవిస్తారు. ఈ స్థితిలో శరీరంలో రక్తప్రసరణ సరిగా జరగదు. దీని వల్ల ఛాతీ నొప్పి వస్తుంది. అప్పుడు ఛాతీ గట్టిగా బరువుగా మారుతుంది.

**శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది:** గుండెపోటు వచ్చినప్పుడు, రోగి శరీరంలో ఆక్సిజన్ కొరత ఏర్పడుతుంది. శ్వాస తీసుకోవడం కష్టంగా మారితే, నిర్లక్ష్యం చేయకండి. వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**అలసట:** గుండె ధమనులు మూసుకుపోయినప్పుడు.. ఒక వ్యక్తి ఎటువంటి కారణం లేకుండా అలసిపోతాడు. చాలా మైకము లేదా బలహీనంగా అనిపిస్తుంది. వాంతులు, వికారం వంటి ఫిర్యాదులు వస్తాయి.. ఇలాంటి సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి.. దంతాలు దవడలలో నొప్పి: గుండెపోటు విషయంలో, రోగులకు ఛాతీలో నొప్పి రావడం సాధారణం. కానీ క్రమంగా ఈ నొప్పి దవడల వరకు చేరుతుంది. ఇదే జరిగితే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి.

# శరీరంలో కొలస్ట్రాల్‌ను పెంచే ఆహారాలు ఏంటో తెలుసా?

## ఇది శరీర పనితీరుకు అవసరం



కొలెస్ట్రాల్ అనేది శరీరంలోని కణాలలో కనిపించే మైనపు లాంటి పదార్థం. ఇది శరీరం పనితీరుకు అవసరం. కానీ అధిక కొలెస్ట్రాల్ కారణంగా శరీరంలో అధిక స్థాయిలు హానికరం. దీనిని హైపర్ కొలెస్టెరోలేమియా అని కూడా పిలుస్తారు. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. శరీరంలో మంచి, చెడు కొలెస్ట్రాల్ స్థాయిని పెంచడంలో లేదా తగ్గించడంలో మీ ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో కొన్ని ఆహార పదార్థాలు ఎక్కువగా తింటే కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. అందుకే ఆ విషయాల గురించి తెలుసుకుందాం.

**చలికాలంలో కొలెస్ట్రాల్ పెరుగుతుందా?**

శీతాకాలం ఆరోగ్య పరంగా చాలా సవాలుగా ఉంటుంది. ఆహారం, జీవనశైలి, జన్యుశాస్త్రంతో సహా అనేక కారణాలు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. చలి నేరుగా కొలెస్ట్రాల్ పెరగడానికి కారణం కాదు. కానీ ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామ దినచర్యను నిర్వహించడం ఈ చలికాలంలో పెద్ద సవాలుగా మారుతుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది.

**శీతాకాలంలో చెడు కొలెస్ట్రాల్‌ను ఏ ఆహారాలు పెంచుతాయి?**

ఉష్ణోగ్రత తగ్గినప్పుడు, శరీరం వెచ్చగా ఉండటానికి ఎక్కువ వేయించిన స్నాక్స్, కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్స్ తినాలని భావిస్తుంది. ఈ ఆహారాలు చాలా వరకు సంవత్సరం పొడవునా అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రజలు శీతాకాలంలో వీటిని ఎక్కువగా తింటారు. అధిక కొలెస్ట్రాల్‌కు కారణమయ్యే కొన్ని ఆహార పదార్థాల గురించి తెలుసుకుందాం.

**1. నెయ్యి:**

చలికాలంలో నెయ్యిని భారతీయ వంటకాల్లో విరివిగా ఉపయోగిస్తారు. ఇది ఆహారానికి రుచి, వాసనను జోడిస్తుందని నిపుణులు అంటున్నారు. ఇది ఆరోగ్యకరమైన కొవ్వుకు మంచి మూలం కానీ దాని అధిక వినియోగం కొలెస్ట్రాల్‌కు మంచిది కాదంటున్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయకపోవడం, అధిక పరిమాణంలో తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది.

**2. వెన్న:** వెన్నను సాధారణంగా అనేక రకాల వంటలలో ఉపయోగిస్తారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. మార్కెట్‌లో లభించే వెన్నలో అధిక మొత్తంలో సంతృప్త కొవ్వు ఉంటుంది.

**3. పనీర్ :** పనీర్ భారతీయ వంటకాలలో ముఖ్యంగా పాలక్ పనీర్, పనీర్ టిక్కా వంటి చలికాలపు వంటలలో ప్రసిద్ధి చెందిన పదార్థం. ఇందులో సంతృప్త కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది.

**4. రెడ్ మీట్:**

చలికాలంలో రెడ్ మీట్‌కు తరచుగా ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే దాని వేడెక్కడం ప్రభావం. అయితే ఇందులో శాచ్యురేటెడ్ ఫ్యాట్, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం వల్ల గుండె సమస్యలు వస్తాయని డాక్టర్ మనోచా చెబుతున్నారు.

**5. వేయించిన స్నాక్స్:**

లసమోసాలు, పకోడాలు, కచోరీలు, ఫ్రైలు, వడ వంటి వేయించిన చిరుతిళ్లు చలికాలంలో ఎక్కువగా తింటారు. కానీ వాటిలో చాలా ట్రాన్స్ ఫ్యాట్ ఉంటుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది.

నినాదం మార్కెట్

NINADAM MARKET

# ఎస్‌బీఐ ఎఫ్‌డీ ఖాతాదారులకు గుడ్‌న్యూస్..

- **ఆ ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్ గడువు పెంపు**




భారతదేశంలో ఏళ్లుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు ప్రజాదరణ పొందుతున్నాయి. అయితే ఇటీవల కాలంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లల్లో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. గతంలో బడ్జెట్ ప్రవేశ పెట్టే సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ కూడా బ్యాంకులు ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్స్ లాంచ్ చేసి ఖాతాదారులను పెట్టుబడి వైపు ఆకర్షితులయ్యే చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో చాలా బ్యాంకులు ఇప్పటికే అందిస్తున్న ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్స్ గడువును పెంచాయి. క్రమేపి గడువు ముగుస్తున్న కొద్దీ మరకొద్ది రోజులు గడువును సవరిస్తున్నాయి. అధిక వడ్డీ రేటును అందించే ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ ఎస్‌బీఐ అమృత్ కలాష్'లో పెట్టుబడి పెట్టడానికి గడువును స్టేట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి పొడిగించింది. ఈ పథకం అసలు గడువు సెప్టెంబర్ 30, 2024 కాగా ఇప్పటికే పలుమార్లు సవరిస్తూ ప్రస్తుతం ఈ పథకంలో పెట్టుబడికి చివరి తేదీ మార్చి 31, 2025గా పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎస్‌బీఐ అమృత్ కలశ్ స్కీమ్ గురించి వివరాలను తెలుసుకుందాం. అమృత్ కలశ్ పథకం మార్చి 31, 2025 వరకు చెల్లుబాటులో ఉంటుంది .400 రోజులు" (అమృత్ కలాష్) నిర్దిష్ట వ్యవధి పథకం 7.10 శాతం అత్యధిక వడ్డీ రేటును అందిస్తుంది. సీనియర్ సిటిజన్లు 7.60 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. సాధారణంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సాధారణ పౌరులకు 3.50 శాతం నంచి 7 శాతం మధ్య వడ్డీ రేటును అందిస్తుంది. అలాగే సీనియర్ సిటిజన్లకు బ్యాంక్ 7.50 శాతం వడ్డీను అందిస్తుంది. అయితే ఇతర ఎఫ్‌డీ పథకాలతో అమృత్ కలశ్ స్కీమ్‌లో పెట్టుబడిదారులకు అధిక వడ్డీ సంపాదించవచ్చు.

**అమృత్ వృష్టి..**

జూలై 2024లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి అమృత్ వృష్టి అనే కొత్త ప్రత్యేక డిపాజిట్‌ని ప్రారంభించింది. ఎస్‌బీఐ వెబ్‌సైట్ ప్రకారం 444 రోజులు" (అమృత్ వృష్టి) వడ్డీ రేటు 7.25 శాతం వడ్డీ రేటుతో వస్తుంది. ఈ పథకం జూలై 15, 2024 నుంచి అమలులోకి వచ్చింది. ఈ పథకంలో సీనియర్ సిటిజన్‌లకు 7.75 శాతం వడ్డీ రేటు అందిస్తున్నారు. ఈ పథకం కూడా మార్చి 31, 2025 వరకు చెల్లుబాటు అవుతుంది.

**ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్..**

ఎస్‌బీఐ గ్రీన్ టర్మ్ డిపాజిట్ 1111, 1777 శాతం 2222 రోజుల మూడు నిర్దిష్ట కాల వ్యవధికి అందుబాటులో ఉంది. ఈ ఎస్‌బీఐ గ్రీన్ టర్మ్ డిపాజిట్‌లో పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ లేదు. సాధారణ ప్రజలకు ఎస్‌బీఐ గ్రీన్ రూపాయి టర్మ్ డిపాజిట్ (ఎస్‌జీఆర్‌టీడీ)) వడ్డీ రేటు బ్యాంక్ 1111 రోజులు, 1777 రోజుల కాలవ్యవధిపై 6.65 శాతం అందిస్తుంది. 2222 రోజుల పదవీకాలం కోసం రిటైల్ టర్మ్ డిపాజిట్లపై బ్యాంక్ 6.40 శాతం అందిస్తుంది. బల్క్ డిపాజిట్‌పై (రూ. 2 కోట్ల కంటే ఎక్కువ), బ్యాంక్ 1111 రోజులు, 1777 రోజుల వ్యవధిలో 6.15శాతం అందిస్తుంది. 2222 రోజుల పదవీకాలానికి, బ్యాంక్ 5.90 శాతం అందిస్తుంది. సీనియర్ సిటిజన్లకు ఎస్‌బీఐ గ్రీన్ రూపాయి టర్మ్ డిపాజిట్ పథకం కింద బ్యాంక్ 1111 రోజులు, 1777 రోజుల కాలవ్యవధిపై 7.15 శాతం అందిస్తుంది. 2222 రోజుల పదవీకాలం కోసం రిటైల్ టర్మ్ డిపాజిట్లపై బ్యాంక్ 7.40 శాతం వడ్డీ రేటు అందిస్తుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1111 రోజులు, 1777 రోజుల వ్యవధిలో 6.65 శాతం వడ్డీను అందిస్తుంది. 2222 రోజుల పదవీకాలానికి, బ్యాంక్ 6.40 శాతం అందిస్తుంది.

**ఎస్‌బీఐ సర్వోత్తమ్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు..**

ఎస్‌బీఐ సర్వోత్తమ్ టర్మ్ డిపాజిట్ల కింద బ్యాంక్ రెండేళ్ల కాలవ్యవధికి 7.4 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఏడాది కాలవ్యవధికి వడ్డీ రేటు 7.10 శాతంగా నిర్ణయించారు. సీనియర్ సిటిజన్లు సాధారణ పెట్టుబడిదారులకు అందించిన వడ్డీ రేటుపై అదనంగా 50 బేసిస్ పాయింట్లు (బీపీఎస్) ప్రీమియం పొందుతారు. రెండేళ్లలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వారు 7.9 శాతం వడ్డీని పొందుతారు. ఏడాది పాటు వారికి 7.6 శాతం వడ్డీ లభిస్తుంది.

## సామాన్యులకు అందుబాటులోకి

# డిజిటల్ చెల్లింపులు

- **యూపీఐ లైట్ వినియోగదారులకు తీపి కబురు**
- **లావాదేవీల పరిమితి భారీగా పెంపు**




భారతదేశంలో ఇటీవల కాలంలో యూపీఐ సేవలు అత్యంత ప్రజాదరణ పొందాయి. అయితే ఈ పేమెంట్ చేయడానికి ఇంటర్నెట్ తప్పనిసరి కావడంతో నెట్ పని లేకుండా పని చేసేలా యూపీఐ లైట్ పేమెంట్స్‌ను అందుబాటులో తీసుకొచ్చారు. అయితే యూపీఐ లైట్ పేమెంట్స్ పరిమితి పెంచాలని ఎన్నో రోజుల వినియోగదారులు ఆర్‌బీఐను కోరుతున్నారు. తాజాగా యూపీఐ 123 పే, యూపీఐ లైట్ వాలెట్ వినియోగదారుల లావాదేవీల పరిమితిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెంచింది. ఈ విషయాన్ని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో యూపీఐ 123 పే, యూపీఐ లైట్ వ్యాలెట్ లావాదేవీల విషయంలో ఆర్‌బీఐ తాజా నిర్ణయం గురించి వివరాలను తెలుసుకుందాం. యూపీఐ 123 పే అనేది ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం తక్షణ చెల్లింపు వ్యవస్థ. డిజిటల్ చెల్లింపులను సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ యూపీఐ 123 పేను లాంచ్ చేశారు. ముఖ్యంగా యూపీఐ 123 పే, యూపీఐ లైట్ లావాదేవీల పరిమితి పెంపు ద్వారా చెల్లింపులు మరింత పెరుగుతాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. యూపీఐ 123 పే ద్వారా ప్రతి లావాదేవీ పరిమితిని రూ. 5,000 నుండి రూ. 10,000కి పెంచారు. అలాగే యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ. 2,000 నుంచి రూ. 5,000కి మరియు ప్రతి లావాదేవీ పరిమితిని రూ. 500 నుండి రూ. 1,000కి పెంచారు. ఈ తాజా నిర్ణయం వల్ల భారతదేశంలో ముఖ్యంగా గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో డిజిటల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌ను మెరుగుపర్చేందుకు ఆర్బీఐ చర్యలు హర్షణీయమని నిపుణులు చెబుతున్నారు. యూపీఐ 123 పే, యూపీఐ లైట్ పరిధిని విస్తరించడం ద్వారా ఆర్‌బీఐ అధిక సంఖ్యలో జనాభాకు ప్రత్యేకించి స్మార్ట్‌ఫోన్‌లు లేదా విశ్వసనీయ ఇంటర్నెట్ కనెక్షన్ లేని వారి రోజువారీ జీవితంలో డిజిటల్ లావాదేవీలను నిర్వహించడానికి వీలు కల్పిస్తుందని పేర్కొంటున్నారు. ఆర్‌బీఐ చేసిన ఈ ప్రకటన భారతదేశ ఆర్థిక వ్యవస్థలో డిజిటల్ చెల్లింపులు ప్రధాన పాత్రను కొనసాగించబోతున్నాయని సూచిస్తున్నాయని వివరిస్తున్నారు. యూపీఐ 123పే ద్వారా ఫీచర్ ఫోన్ వినియోగదారులు నాలుగు సాంకేతిక ప్రత్యామ్నాయాల ఆధారంగా అనేక లావాదేవీలను చేపట్టవచ్చు. వాటిలో ఐవీఆర్(ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్) నంబర్‌కు కాల్ చేయడం, ఫీచర్ ఫోన్‌లలో యాప్ ఫంక్షనాలిటీ, మిస్డ్ కాల్ ఆధారిత విధానం, సామీప్య సౌండ్ ఆధారిత చెల్లింపులు కూడా ఉన్నాయి. యూపీఐ లైట్ అనేది తక్కువ విలువ ఉన్న లావాదేవీలను ప్రాసెస్ చేయడానికి విశ్వసనీయ ఎన్‌పీసీఐ కామన్ లైబ్రరీ అప్లికేషన్‌ను ప్రభావితం చేసే చెల్లింపు పరిష్కారం. యూపీఐ లైట్ అనుభవం అనేది రిమిటర్ బ్యాంక్‌కు సంబంధించిన కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌లను రియల్ టైమ్‌లో ఉపయోగించకుండా తక్కువ విలువ లావాదేవీలను ప్రారంభించడానికి కస్టమర్ స్నేహపూర్వక విధానంగా ఉంటుంది.

## ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు

# ఆర్‌బీఐ కీలక చర్యలు

**ఆ రెండు చెల్లింపులు ఇప్పుడు మరింత సేఫ్**



ఇటీవల కాలంలో ఆన్‌లైన్ చెల్లింపుల్లో భారతదేశంలో ప్రపంచ దేశాలతో పోటీపడుతుంది. ఎక్కువ స్థాయి పేమెంట్స్ యూపీఐ ద్వారా సాగుతుంటే అఫిషియల్ పేమెంట్స్ మాత్రం ఇప్పటికీ ఆర్టీజీఎస్, ఎన్ఈఎఫ్‌టీ ద్వారా చేస్తున్నారు. అయితే పెరిగిన టెక్నాలజీ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో? అదే స్థాయిలో నష్టాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆర్టీజీఎస్, ఎన్ఈఎఫ్‌టీ ద్వారా చేసే పేమెంట్స్ విషయంలో ఖాతా నంబర్ తప్పు నమోదు చేయడంతో ఇతర మోసాలను అరికట్టేందు ఆర్‌బీఐ కీలక చర్యలను తీసుకుంది. రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్ (ఆర్టీజీఎస్), నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ) సిస్టమ్ కోసం లబ్ధిదారుల పేరు ధ్రువీకరణ సౌకర్యాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ రెండు చెల్లింపుల విషయంలో ఆర్‌బీఐ తాజా నిర్ణయం వివరాలను తెలుసుకుందాం. ఆర్‌బీఐ తాజా నిర్ణయం కారణం పేమెంట్ ట్రాన్స్‌క్షన్‌ను అమలు చేయడానికి ముందు రిసీవర్ (లబ్ధిదారు) పేరును ధ్రువీకరించే విషయంలో పేమెంట్ పంపేవారికి సహాయం చేస్తుంది. ఆర్టీజీఎస్, నెఫ్ట్ చెల్లింపుదారులు నిధుల బదిలీని ప్రారంభించే ముందు లబ్ధిదారుని ఖాతాదారుని పేరును ధ్రువీకరించడానికి, ఇప్పుడు షో బెనిఫీయరీ నేమ్ ఆప్షన్‌ను ప్రవేశపెట్టనున్నారు. చెల్లింపుదారులు లబ్ధిదారుని ఖాతా నంబర్, బ్రాంచ్ ఐఎఫ్ఎస్సీ కోడ్‌ను ఇన్‌పుట్ చేయవచ్చు. దాని తర్వాత లబ్ధిదారుని పేరు ప్రదర్శితమవుతుంది. ఈ సదుపాయం కస్టమర్ విశ్వాసాన్ని పెంచుతుంది. ఎందుకంటే ఇది తప్పుడు క్రెడిట్‌లతో పాటు మోసాల సంభావ్యతను తగ్గిస్తుంది. వివరణాత్మక మార్గదర్శకాలు త్వరలో జారీ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. యూపీఐ, ఐఎంపీఎస్ వంటి చెల్లింపు వ్యవస్థల్లో ఇప్పటికే లావాదేవీని ప్రారంభించే ముందు రిసీవర్ (లబ్ధిదారు) పేరును ధ్రువీకరించే సదుపాయం ఉంది. రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్, నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (నెఫ్ట్ ) సిస్టమ్‌ల కోసం ఇలాంటి సౌకర్యాన్ని ప్రవేశపెట్టాలని అభ్యర్థనలు వచ్చాయని ఆర్‌బీఐ అధికారులు చెబుతున్నారు. ఈ సదుపాయం ద్వారా చెల్లింపుదారుడు ఆర్‌టీజీఎస్ లేదా నెఫ్ట్ ద్వారా అతనికి/ఆమెకు నిధుల బదిలీని చేసే ముందు ఖాతాదారుని పేరును ధ్రువీకరించుకుని నిధులు పంపే వెసులుబాటు ఉంటుంది. పేరు తప్పుగా చూపిస్తే లావాదేవీను నిలిపేసే సదుపాయం ఉంటుంది.

## మంత్రి, ఎమ్మెల్యేకు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు కృతజ్ఞతలు

**ఇల్లందు, అక్టోబర్ 10**



ఇచ్చిన మాట ప్రకారం మాణిక్యారం గ్రామానికి చెందిన బానోత్ రాంబాబును ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ధన్యవాదాలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలో మాణిక్యారం గ్రామం నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరిన క్రమంలో ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు బానోత్ రాంబాబును ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమిస్తామని మాణిక్యారం టీమ్‌కు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ మాట ప్రకారం రాంబాబును ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణిక్యారం టీమ్ సభ్యులు చెన్నూరు కృష్ణ, కిన్నెర నర్సయ్య, పుప్పాల ఉపేందర్, వెంకట కృష్ణ,చెన్నూరు శ్రీనివాస్, మాజీ యంపిటిసి బానోత్ రోజా తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పిల్లల ఔదార్యం

**- అభినందించిన ఎస్ఐ రాజ్ కుమార్**




**పినపాక (అక్టోబర్ 10)**

దొరికిన పర్స్‌ను పోలీస్ సేష్టన్‌లో అందించి ఔదార్యం చాటుకున్నారు. గురువారం నాడు ఆడుకుంటున్న పోలీస్‌ల పిల్లలకు పర్స్ దొరకడంతో వెంటనే ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజకుమార్ పిల్లలను శభాష్ అంటూ మెచ్చుకుని అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆళ్లపల్లి అక్టోబర్ 10**

మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో 2013-14 10వ తరగతి అభ్యసించిన విద్యార్థులు గురువారం నాడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆప్యాయంగా పలకరించుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో తను చదువుకున్నందుకు ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి విజయ్, ముప్పారపు రాము, కాసబోయిన ఉదయ్, ముప్పిడి విజయ్, చామకూరి అరవింద్, కుర్ర శ్రీనాథ్, కీసరి అశోక్, పోతురాజుల సత్యనారాయణ, దొడ్డి సందీప్, కోతి ప్రవళిక,అనిత, కవిత, షేక్ రేష్మ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అలివేలు పూజలు



**చింతపల్లి, అక్టోబర్ 10**

మండలంలోని వింజమూరు గ్రామంలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా తన గ్రామంలోని అమ్మవారి ఆలయంలో కుటుంబ సభ్యుల సమేతంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, వసంతరావు, కర్నాటక శ్రీనివాస్, తదితరు

## నూకల నరేష్ రెడ్డి మరణం తీరని లోటు

**- కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్**

**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 10(**

ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిన నాయకుడు నూకల నరేష్ రెడ్డి మరణం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరని లోటని కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ అన్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమయ గూడెం నూకల నరేష్ రెడ్డి స్వగృహంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్య సాహసాలను అందజేశారు. ప్రజలను సేవ చేయడంలో తండ్రి బాటలో తనయుడు నడిచే విధంగా ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి ఇవ్వాలని కోరారు.వారి వెంట ఇండిపెండెంట్ జర్నలిస్టు డివైగిరి,రంగన్న గౌడ్,ఏడు మండలాల ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.




# గౌడన్నలకు అండగా ప్రభుత్వం

**కాటమయ్య రక్ష కిట్‌లను పంపిణి చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు, వృత్తి ఆధారిత కుటుంబాలకు అండగా ఉంటుందని వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హనుమకొండ జిల్లా బిసి సంక్షేమం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌడ సోదరులకు కాటమయ్య రక్షా కిట్‌లను పంపిణి చేశారు. పండుగ వేళ గౌడన్నలకు రక్ష కిట్‌లను పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నారు. ప్రభుత్వం తరఫున అందిస్తున్న కిట్ వలన ప్రాణాపాయా స్థితుల నుంచి కాపాడటం ఆనందంగా ఉందని అన్నారు. గౌడ కులస్తులకు జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హల్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్, జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ చంద్రశేఖర్, జిల్లా వెనుకబడిన శాఖ అధికారి రామ్ రెడ్డి, గౌడ్ నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక విప్లవకారుడు రతన్ టాటా

**- సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10**

పారిశ్రామిక విప్లవకారుడు భారతమాత ముద్దుబిడ్డ మరణించడం భారతదేశానికే కాదు యావత్ ప్రపంచానికి తీరనిలోటని సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ తెలిపారు. గురువారం టాటా రతన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దయామయుడు, దేశభక్తిపరుడు, స్నేహశీలి, కార్మిక బంధు, పారిశ్రామిక విప్లవకారుడు, భారతదేశానికి దిక్సూచి టాటా రతన్ సేవలను కొనియాడారు. గుండు సూది మొదలు గాలి మోటార్ ( విమానం) వరకు తయారు చేసి భారత దేశానికి వన్నె తెచ్చిన మహనీయుడని, టాటా రథం తయారుచేసిన విమానాలను ప్రపంచ దేశాలకు అందించినటు వంటి మహా వ్యక్తి అన్నారు. రతన్ టాటా కరోనా సమయంలో ఏ పారిశ్రామికవేత్త, రాజకీయ నాయకుడు చేయునటువంటి ఆర్థిక సహాయాన్ని దేశానికి అందించిన మహాదాతగా పేర్కొన్నారు. సామాన్యుడు కూడా కారులో తిరుగాలి అనే సంకల్పంతో లక్ష రూపాయ కారు తయారు చేయించి అందించిన మహనీయుడు రతన్ టాటా అన్నారు. అటువంటి మహా వ్యక్తి పేరు పారిశ్రామిక వార్డులకు పెట్టాలని, జీడిమెట్ల పారిశ్రామిక వాడలో, పార్లమెంటులో అతని విగ్రహం ఏర్పాటు చేయాలని, ఏదైనా పారిశ్రామిక వాడకు ఆయన పేరు పెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోల రవీందర్ ముదిరాజ్ కోరారు. రతన్ టాటా మృతితో అతని పేరు మరిచిపోకుండా శాశ్వత ప్రాతిపదికన టాటా రతన్ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాల ంటే టాటా తయారు చేసిన ఉత్పత్తులను కొంటామని, వాటిలోనే



మేము ప్రమాణం చేస్తామని, విదేశీ వస్తువులు వద్దు, స్వదేశీ వస్తువులు ముద్దు అని మేము టాటా వస్తువులే కొంటామని తీర్మానించారు. ఈ పనుల వల్ల దేశానికి కావాల్సిన సంపద పెరుగుతుందని టాటా రతన్ ఆశయాలను నెరవేరుస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బట్టణాకర్, నందగోపాల్, చెంది శీను, కృష్ణ, సురేందర్, హరికృష్ణ, పవన్ రెడ్డి, బాబు, వెంకటేష్, అనీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**- ప్రెస్ క్లబ్ యధావిధిగా కొనసాగుతుంది : ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టెం కోటిలింగం**



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 10 నినాదం న్యూస్**

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని రేగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టెం కోటిలింగం అన్నారు. గురువారం రేగొండ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, రైతులకు రేగొండ ప్రెస్ క్లబ్ తరఫున సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రోజున కొన్ని అనివార్య కారణాలవల్ల రేగొండ ప్రెస్ క్లబ్ నుండి కొందరు వారి పదవుల నుండి తప్పుకున్నారని, తిరిగి వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవడం జరిగింద న్నారు. గౌరవ అధ్యక్షులుగా అంబాల రవీందర్, సహాయ కార్యదర్శిగా బొయిని రాజు, సంయుక్త కార్యదర్శిగా మంతెన మధు, కార్య వర్గ సభ్యులుగా బోట్ల ప్రవీణ్, మర్త రాజును నియమించడం జరిగిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టేం కోటి లింగం తెలిపారు. ఆరు నెలల క్రితం జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో పోటీ చేసి ఒక్క ఓటు వచ్చి ఓడిపోయిన వారు వారి స్వలాభం కోసం ప్రెస్ క్లబ్ రద్దు అయిందని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. రేగొండ ప్రెస్ క్లబ్ యధా విధిగా కొనసాగుతుందని అన్నారు. ఏదైనా సంఘం ఏర్పాటు చేసుకున్నామంటే రెండు సంవత్సరాలు కొనసాగుతుందని అన్నారు.

సంఘంలో నియమ నిబంధనలు తెలియకుండా అవగాహన రాహిత్య ంతో కొంతమంది జర్నలిస్టు మిత్రులను పక్కదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే రేగొండలో ప్రెస్‌క్లబ్ భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేష్, ఉపాధ్యక్షులు బండి కమలాకర్, కోశాధికారి మహమ్మద్ రహీం పాషా, మంతెన సురేష్, గన్ రెడ్డి కర్ణాకర్, పడకంటి ప్రకాష్, పకిడే నవీన్, అక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులోనూ ఆర్థికసాయం కొనసాగింపు

- కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్
- ఘన స్వాగతం పలికిన చిలకొయ్యలపాడు గ్రామ ప్రజలు
- సద్దుల బతుకమ్మ పండుగకు ముఖ్య అతిథిగా హాజరు







**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 10(నినాదం న్యూస్ )**

ప్రతి ఏటా దేవి నవరాత్రుల ఉత్సవాలకు,క్రీడలకు కిసాన్ పరివార్ సంస్థ ఆర్థిక సహాయ సహకారాలు ఇలాగే కొనసాగుతుందని కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ అన్నారు. మహబూబాద్ జిల్లా కురవి మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రుల కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని కిషన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ ప్రత్యేక పూజలు నిర్వహించి క్రీడా పోటీల నిర్వహణ బహుమతుల అందజేతకు ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయల చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు. సరదాగా కాసేపు క్రికెట్ బ్యాట్‌తో మైదానంలో సందడి చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కురవి మండలం అభివృద్ధిలో వెనుకబడి ఉంది కావున సంస్థ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు.

**ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు**

సద్దుల బతుకమ్మ పండుగ నాడు మహబూబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రంలోని చిలకొయ్యల పాడు గ్రామ ప్రజలు,ఆడపడుచులు డీజే చప్పులు మహిళల కోలాటంతో దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ సీరోలు మండల ఇంచార్జ్ విష్ణు నాయక్ ఆధ్వర్యంలో కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్‌కు కానీ విని ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికారు. మహిళ ఆడపడుచులతోపాటు బతుకమ్మను ఎత్తుకొని మహిళలతో కోలాటం ఆడి పాడారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చిన ఆడపడుచులకు చీరలను అందజేసి వచ్చే సంవత్సరం బతకమ్మ వరకు ఎకరం స్థలం కొనుగోలు చేసి బతుకమ్మ ఆడుకోవడానికి విశాలమైన స్థలాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండిపెండెంట్ జర్నలిస్టు డివైగిరి,రంగన్న గౌడ్,సీరోలు మండల నాయకులు నాగటి ఉప్పలయ్య,భద్రయ్య,మేకల వెంకటేష్,రాము,ప్రభాకర్,లింగరాజు, ఏడు మండలాల ఇన్చార్జులు,గ్రామ మహిళా ఆడపడుచులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ





**కోదాడ ,అక్టోబర్ 10**

అనంతగిరి మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు . రంగురంగుల పూలతో మహిళలు అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసి ఆటపాటలతో అమ్మవారిని ఘనంగా పూజించారు. అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కనక దుర్గమ్మ చిరన్నవరాత్రుల ఆలయ ప్రాంగణంలో మహిళలు చిన్నారులు మళ్ళీ రా బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మను గంగమ్మ తల్లి ఒడిలోకి చేర్చారు.

**ఆళ్లపల్లి అక్టోబర్ 2 నినాదం న్యూస్**



ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో తెలంగాణ సాంప్రదాయం ప్రకారం అతి పెద్ద పండుగ దసరా పండుగను పురస్కరించుకొని ఎంగిలిపూల బతుకమ్మ మొదలుకొని తొమ్మిది రోజులు బతుకమ్మ ఆడపడుచులు ఆడిపాడి గురువారం సద్దుల బతుకమ్మ సంబురాలను అంబరాన్నంటిగా నిర్వహించారు. తొలుత చిన్నారులు, తిరొక్క పూలను సేకరించి బతుకమ్మలను ఆడపడుచులు అందంగా పేర్చి ఒకేసి, పువ్వేసి చందమామ అంటూ ఆటపాటలతో డిజె సౌండ్ సిస్టంతో నృత్యాలు వేస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించి తెల్లవారుజామున గంగమ్మ నదిలో నిమజ్జనం చేశారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ



**జయశంకర్ భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మైలారం వద్ద శుక్రవారం జరుగనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం గణపురం మండలం, మైలారంలో ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గురువారం సాయంత్రం మైలారం వద్ద ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం10 గంటలకు మొదటి దశలో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఇట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో, ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

## గొర్లవీడులో ఒకేసారి ఎనిమిది మందికి ఉద్యోగాలు



**జయశంకర్ భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గొర్లవీడు గ్రామం డీఎస్సీలో ఎనిమిది మందికి ఉద్యోగాలు వచ్చాయి. గొర్లవీడు గ్రామానికి చెందిన దొడ్ల అరుణ జంపెల్లి శ్రీనివాస్ కొప్పుల మౌనిక నీలిగొండ అశ్విని కోలరాజు వర్మని వేణు కేతిరి పరమేష్ నూనెటి కవితలకు డీఎస్సీలో ఉద్యోగాలు లభించాయి. గ్రామానికి చెందిన ఎనిమిది మందికి ఉద్యోగాలు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొర్లవీడు హైస్కూల్లో నూతనంగా ఉద్యోగాలు సాధించిన ఎనిమిది మందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మందల లావణ్య సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాటికంటి శంకర్, ఉపాధ్యాయులు మందల రవీందర్ రెడ్డి, బిల్లా రఘునాథరెడ్డి, నంగావత్ బిక్షపతి తిరుపతిరెడ్డి, గోపు సునీల్, గ్రామస్తులు దుబాసి రమేష్, తిప్పని రమేష్, మందల రాజిరెడ్డి, బండి శ్రీనివాస్, గాజుల రవీందర్, ఆడెపు రవి రాజగోపాల్ రెడ్డి, చిత్రాల రవితేజ నూకల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో నేడు మూలమంత్ర చండీ హావనం

**జయశంకర్ భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వర క్షేత్రంలో నేడు 12:30 గంటలకు మూల మంత్ర చండీ హవనం జరుపనున్నట్లు కాళేశ్వర-ముక్తీశ్వరా దేవస్థానం ఈఓ మారుతి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా 1:00 గంటలకు బలిహరణం, పూర్ణాహుతి, మహాదాశీర్వచనం, తీర్థ ప్రసాదాల వితరణ, అన్నదాన కార్యక్రమం జరుపనున్నట్లు తెలిపారు. భక్తులు, ప్రజలు కార్యక్రమములో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి, అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నట్లు ప్రకటించారు.

## చింతపల్లిలో బతుకమ్మ వేడుకలు

**చింతపల్లి ,అక్టోబర్ 10**

మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లభించిన వివిధ రకాల పూలు, తంగేడు, జిల్లేడు, సీత జడ పువ్వు, గడ్డిపువ్వు, బంతి ,చామంతి, గన్నేరు, గులాబీ, మందారం తదితర వివిధ రకాల పూలను వినియోగించి బతుకమ్మలను ఎంతో అందంగా పేర్చారు. కొందరు మహిళలు బతుకమ్మలలో అమ్మవారి రూపాన్ని ఏర్పాటు చేసి, దివ్వెలను వెలిగించారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం, మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఆయా ఆలయాల ప్రాంగణాలలో మహిళలు నూతన పట్టు వస్త్రాలను, బంగారు ఆభరణాలను ధరించి, బతుకమ్మలను తలపై పెట్టుకుని ఆలయ ప్రాంతాన్ని చేరుకున్నారు. ఆలయ ప్రాంగణాలలో బతుకమ్మలను ఉంచి బతుకమ్మ పాటలను పాడుతూ ఎంతో ఆనందంగా బతుకమ్మ ఆటలు ఆడుతూ బతుకమ్మ పండుగను ఆస్వాదించారు.బతుకమ్మల నిమజ్జనం కోసం చెరువులు, కుంటల వద్ద గ్రామ కార్యదర్శులు, ఆలయాల కమిటీ చైర్మన్ల ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ వేడుకల్లో ఆయా ఆలయాల కమిటీ చైర్మన్ లు కొమిరిశెట్టి వెంకటయ్య, మంచి కంటి ధనంజయ, ఊరే లక్ష్మణ్, అంగిరేకుల గోపాల్ తదితరులతో పాటు వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రముఖులు, యువతీ యువకులు పాల్గొన్నారు.





# కొత్త ట్రెండ్...

## చినుకు అందం!



క్రాప్‌టాప్ స్కర్టూ ఫ్యాషన్ ఇంకా నడుస్తూనే ఉంది. చీరలూ స్కర్టుల మీద లాంగ్ కోట్ వేసుకునే ట్రెండ్ కూడా కనిపిస్తూనే ఉంది. అయితే అవి మరీ బోరయిపోయాయి అనుకున్నారేమో ఆ రెండింటినీ కలుపుతూ మరో కొత్త ఫ్యాషన్‌ని సృష్టించేశారు డిజైనర్లు... అదే క్రాప్‌టాప్- ప్యాంట్ విత్ కోట్. ఈ తరం అమ్మాయిలకు సౌకర్యంగానూ ఉంటుంది... సంప్రదాయ వేడుకలూ పార్టీల్లో వేసుకునేలా కాస్త ఆడంబరంగానూ కనిపిస్తుందన్నమాట. అందుకే నిన్నమొన్నటివరకూ వెడల్పాటి స్కర్టులతో మెరిసిన క్రాప్ టాప్, ఇప్పుడు కోటుని జతచేసుకుని మరీ ప్యాంట్‌తో వచ్చేసింది అంటున్నారు సదరు ఫ్యాషన్ నిపుణులు. పైగా ప్యాంటూ టాప్‌లకు అనుగుణంగా కోటునీ మ్యాచయ్యేలా డిజైన్ చేస్తున్నారు. ఇంకేముందీ... అమ్మాయిలే కాదు, కొత్త తరం అమ్మలు కూడా కార్పొరేట్ పార్టీలూ చిన్నపాటి వేడుకలకు ఎంచక్కా ఈ కోట్ ప్యాంట్‌లతో హాజరైపోతున్నారు.

చినుకు అందం!.. ఆకులమీదో లేదా కిటికీ అద్దాలమీదో నిలిచిన వాన చినుకుల అందాన్ని చూసి పరవశించిపోయేవాళ్లు చాలామందే ఉంటారు. ఆ చినుకు సౌందర్యం మనం వేసుకునే నెయిల్ పాలిష్, షూ, బ్యాగులూ, దుస్తులమీద కూడా కనిపిస్తే ఇంకెంత బాగుంటుందో అనుకున్నట్లున్నారు డిజైనర్లు. వాళ్లకి ఆ ఊహ రావడమే ఆలస్యం అన్నట్లుగా అవన్నీ కూడా రెయిన్ డ్రాప్ డిజైన్‌తో చూడచక్కగా మెరిసేలా తయారుచేసేస్తున్నాయి ఆయా సంస్థలు. బట్టలూ, షూ... వంటి వాటిమీద త్రీడీ ప్రింటింగ్ ద్వారా వర్షపు బిందువులు కనిపించేలా డిజైన్ చేస్తే, గోరుకు వేసుకునే నెయిల్ పాలిష్‌పైన కూడా నీటి బిందువులు కనిపించడం అన్నది మాత్రం ఆయా వ్యక్తుల నైపుణ్యమే అని చెప్పాలి. ఇందుకోసం ముందుగా పాలిష్ వేశాక సన్నని బ్రష్‌తో పారదర్శక నెయిల్‌పెయింట్ లేదా ఆ రంగు పెయింట్‌నే చుక్కలుగా పెడుతున్నారు. దాంతో అచ్చం గోటిమీద వాన కురిసినట్లే కనిపిస్తుంటుంది. బాగుంది కదూ!

**కాలుకి నల్లతాడు!...** పిల్లలకు దిష్టి తగలకుండా ఉంటుందని మెడలోనో లేదా చేతికో నల్లతాడు కట్టడం అందరికీ తెలిసిందే. వీటికే కొందరు పూసల్నీ, కాస్త స్థోమత ఉన్నవాళ్లయితే బంగారు గుండ్లనీ గుచ్చుతుంటారు. అయితే ఈమధ్య ఆ దిష్టి తాళ్లనే రకరకాల డిజైన్లతో చేయించి మరీ పిల్లలకి పెడుతున్నారు. పెద్దవాళ్లు సైతం వీటిని బ్రేస్‌లెట్ మాదిరిగా పెట్టుకుంటున్నారు. అక్కడితో ఆగితే చెప్పుకునేదేముందీ... తాజాగా కాళ్లకి సైతం నల్లతాడు కట్టుకోవడం ఫ్యాషన్‌గా మారింది. బ్లాక్ థ్రెడ్ యాంక్లెట్, లేదా ఈవిల్ ఐ యాంక్లెట్‌గా యువతలో ప్రాచుర్యం పొందిన వీటిని కొందరు రెండు కాళ్లకీ పెడుతుంటే, ఎక్కువమంది ఒక్క కాలుకే పెడుతున్నారు. దాంతో ఇవి కాస్త అందంగా కనిపించేలా బంగారం, వెండితో చిన్నపాటి లాకెట్లనీ అమర్చి మరీ డిజైన్ చేసేస్తున్నారు ఉత్పత్తిదారులు.







# తివిరి ఇసుమున


## తైలంబు తీయవచ్చు



అదో రైతు కూలీ కుటుంబం. ఆ కూలీబతుకులొద్దని చదువుకున్న ఆయన... ప్రభుత్వ ఇంజినీరయ్యాడు. రిటైర్ అయ్యాక వచ్చిన డబ్బుతో 80 ఎకరాలు కొన్నాడు! 'ఇంకేం... భూస్వామి కదా!' అనుకుంటున్నారేమో... ఆయన కొన్నది రాజస్థాన్ ఎడారిలో! భూములున్నాయన్న పేరు తప్ప దానితో పెద్దగా ఒరిగేదేమీ లేదు. కానీ ఆయన కొడుకు అలా ఊరుకోలేదు. అక్కడ అసలు సాగులేని కలబంద వ్యవసాయాన్ని చేపట్టి... మనదేశంలోని కోటీశ్వరులైన రైతుల్లో ఒకడయ్యాడు. ఆ కథేమిటో చూస్తారా... 'తివిరి ఇసుమున తైలంబు తీయవచ్చు...' అంటూ సాగే సుభాషితం ఒకటుంది. ప్రయత్నిస్తే ఇసుక నుంచీ నూనె తీయొచ్చు అన్నది దానర్థం. భర్తృహరి చెప్పిన ఈ మాట హరీశ్ ధన్‌దేవ్‌కి సరిగ్గా సరిపోతుంది. పట్టుదల ఉండాలేకానీ ఎడారి ఇసుకలోనూ సిరులు పండించొచ్చని నిరూపిస్తున్నాడతను. 'నేచర్‌లో ఆగ్రో' పేరుతో మనదేశంలో కలబందకంటూ ఓ బ్రాండ్‌ని సృష్టించాడు. ఆ ఔషధ మొక్కని ప్రాసెస్ చేసి మనదేశంలోని పతంజలి ఆయుర్వేద సంస్థతోపాటూ విదేశాలకీ భారీ ఎత్తున ఎగుమతులు చేస్తున్నాడు. ఏటా మూడుకోట్ల రూపాయల టర్నోవర్ సాధిస్తున్నాడు. ఆ మధ్య కిసాన్ జాగరణ్ నిర్వహించిన సర్వేలో -దేశంలోని కోటీశ్వరులైన రైతుల్లో మూడోస్థానం సొంతం చేసుకున్నాడు! ఇదంతా ఎలా మొదలైందంటే... జైసల్మేర్... ఈ పేరు వినగానే మనకి రాజస్థాన్ థార్ ఎడారే గుర్తొస్తుంది. ఎడారంటే అక్కడక్కడా ఒయాసిస్సులూ ఉంటాయికదా! వాటి దగ్గర కొద్దోగొప్పో వ్యవసాయం జరుగుతూ ఉంటుంది. అక్కడ పెసర, గోధుమ, ఆవ పంటలు వేస్తుంటారు. అలా పండించే వ్యవసాయదారుల వద్ద ఎన్నో తరాలుగా రైతుకూలీలుగా ఉంటూ వస్తోంది 'ధన్‌దేవ్'ల కుటుంబం. అందరు రైతుకూలీల్లాగే ఏదో ఒకరోజు తామూ రైతులు కావాలన్న కల వాళ్ళకుండేది. కానీ నాటి సామాజిక పరిస్థితుల వల్ల అది సాధ్యం కాలేదు. ఆ కుటుంబానికి చెందిన రూపారామ్ చదువు వైపు వెళ్ళాడు. కష్టపడి ఇంజినీరింగ్ చదివి ప్రభుత్వోద్యోగం సాధించాడు. ఆయనకి ఆరుగురు అమ్మాయిలూ, ఒకబ్బాయి. అమ్మాయిలందరూ చక్కగా చదువుకుని డాక్టర్లూ, ఇంజినీర్లయ్యారు. పెద్దమ్మాయి అంజన మేయర్‌గానూ ఎంపికైంది! చివరివాడైన హరీశ్ ధన్‌దేవ్ బీటెక్ చేసి... జైసల్మేర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంజినీరయ్యాడు. అప్పటికే తండ్రి రూపారామ్ రిటైరయ్యాడు. తన తాతతండ్రులు ఒకప్పుడు- కూలీలుగా ఉంటూ రైతులుగా బతకాలని కలలు కన్న విషయం అతని మనసులో ఉండిపోయింది. దాన్ని తానైనా నెరవేర్చాలనుకుని జైసల్మేర్ శివారులో 80 ఎకరాల పొలం కొన్నాడు. 'ఎడారి ప్రదేశంలో అంత భూమి కొనడం అవసరమా... మరీ చోద్యం కాకపోతే' అన్నారు అందరూ. కానీ, ఆయన పట్టించుకోలేదు. తనకి తీరిక దొరికినప్పుడల్లా ఆ పొలాలకెళ్ళి సాగుచేస్తుండేవాడు. తండ్రి ఒంటరిగా శ్రమపడటం చూసిన హరీశ్ కూడా అప్పుడప్పుడూ వెళ్లి సాయపడసాగాడు. కానీ తన తండ్రే కాదు... ఇతర రైతుల్లోనూ మార్కెట్‌పైన సరైన అవగాహనకానీ, ప్లానింగ్‌కానీ లేకపోవడాన్ని గమనించాడు హరీశ్. అవన్నీ వాళ్ళకి వివరించసాగాడు. మెల్లగా- అతనికీ సాగుపైన ఆసక్తి కలిగింది. ఓసారి దిల్లీలో జరిగిన సదస్సులో బికనీర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు థార్ ఎడారిలో కలబంద సాగు చేయడం మంచిదని చెప్పారట. హరీశ్ ఎంతో ఆసక్తితో బికనీర్ వర్సిటీకి వెళ్ళి దానిపైన శిక్షణ తీసుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా చేపడుతున్న కలబంద సాగు పోకడల్ని ఇంటర్నెట్‌ద్వారా అధ్యయనం చేశాడు. తండ్రి నుంచి 15 ఎకరాలు తీసుకుని... 80 వేల మొక్కలతో సాగు మొదలుపెట్టాడు. తొలి ఏడాది దిగుబడిని రాజస్థాన్‌లోని కొన్ని కంపెనీలకి అమ్మాడు. లాభాలు బాగానే వచ్చాయి కానీ హరీశ్ అంతటితో సంతృప్తిపడే రకం కాదు..!

**ప్రాసెసింగ్ యూనిట్...** మొదటి ఏడాది తన దగ్గర కలబంద కొనుగోలు చేసిన కంపెనీలు వాటి గుజ్జుతీసి... మూడురెట్ల ఎక్కువ ధరకి అమ్ముతున్నట్లు తెలుసుకున్న హరీశ్... 'ఆ ప్రాసెసింగ్ పనేదో మనమే చేయొచ్చుకదా!' అనుకున్నాడు. కేవలం ప్రాసెసింగ్‌తోనే ఆగకుండా ఓ బ్రాండ్‌నీ సృష్టిస్తే విదేశాలకీ ఎగుమతి చేయొచ్చని తెలుసుకున్నాడు. ఈలోపు- వ్యవసాయం చేయడంలో ఉన్న సవాళ్ళూ, వాటిని అధిగమించడంలో ఉన్న సంతృప్తీ హరీశ్‌కి తెలిసొచ్చింది. అది తన ప్రభుత్వోద్యోగంలో లేదనుకున్నాడు. మరే ఆలోచనాలేకుండా రాజీనామా చేసి... 'నేచర్‌లో ఆగ్రో' అన్న కంపెనీని స్థాపించాడు. హాంకాంగ్, అమెరికా, బ్రెజిల్ దేశాల్లోని కాస్మెటిక్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని తాము ప్రాసెస్ చేసిన కలబంద గుజ్జుని విక్రయించసాగాడు. ఆ తర్వాత పతంజలి సంస్థ... తమ కలబంద జ్యూస్ తయారీకి కావాల్సిన ముడిసరకు కోసం 'నేచరలో' సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. దాంతో- 15 ఎకరాల కలబంద సాగు రెండో ఏడాదికే 120 ఎకరాలకి చేరింది. 80 వేల మొక్కలతో మొదలుపెట్టిన వ్యవసాయం... ఏడు లక్షల మొక్కలకు పెరిగింది! 'నేచర్‌లో'... కలబంద సాగుకి తొలి బ్రాండ్‌గా మారింది. హరీశ్ మనదేశంలో కలబందని అత్యధిక మొత్తంలో సాగుచేస్తున్నవాడిగా పేరుతెచ్చుకున్నాడు. తన పూర్వీకులు కూలీగా చేసిన ఎడారి భూముల్లోనే... మోతుబరి రైతుగా కోట్లకు పడగలెత్తాడు!

# కిచిడీ...కమ్మగా హాయిగా!



అన్నం, పప్పు, కూర... వంటివన్నీ చేసుకోవడానికి బద్ధకంగా అనిపించినప్పుడు వెంటనే పులావ్, బిర్యానీ లాంటివి ప్రయత్నిస్తాం కదూ. అవి కూడా ఎప్పుడూ ఉండేవే అనుకున్నప్పుడు ఈ కిచిడీ రకాలను వండుకుంటే సరి.

**బియ్యం- సెనగపప్పుతో...** కావలసినవి: బాస్మతీ బియ్యం: ఒకటిన్నర కప్పు, సెనగపప్పు: ముప్పావుకప్పు (ముందుగా నానబెట్టుకోవాలి), నెయ్యి: పావుకప్పు, నూనె: రెండు చెంచాలు, బిర్యానీఆకు: ఒకటి, దాల్చినచెక్క: చిన్న ముక్క, యాలకులు: రెండు, లవంగాలు: నాలుగు, అల్లంవెల్లుల్లి పేస్టు: చెంచా, నిలువుగా చీల్చిన పచ్చిమిర్చి: రెండు, ఉల్లిపాయ: ఒకటి, క్యారెట్: ఒకటి, పుదీనా ఆకులు: అరకప్పు, కొత్తిమీర తరుగు: పావుకప్పు, నిమ్మరసం: చెంచా, ఉప్పు: తగినంత. తయారీ విధానం: స్టవ్‌మీద కుక్కర్‌ను పెట్టి నెయ్యి, నూనె వేయాలి. ఇందులో బిర్యానీ ఆకు, దాల్చినచెక్క, యాలకులు, లవంగాలు వేసి వేయించుకోవాలి. ఇప్పుడు అల్లంవెల్లుల్లి పేస్టు, పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేయించుకుని క్యారెట్ తరుగు, పుదీనాఆకులు, కొత్తిమీర తరుగు, తగినంత ఉప్పు, కడిగిన బియ్యం, నానబెట్టుకున్న సెనగపప్పు, నిమ్మరసం, నాలుగున్నర కప్పుల నీళ్లు పోసి మూత పెట్టాలి. మూడు కూతలు వచ్చాక స్టవ్‌ని కట్టేయాలి.




**గోధుమరవ్వతో...** కావలసినవి: గోధుమరవ్వ: కప్పు, పెసరపప్పు: పావుకప్పు, నెయ్యి: పావుకప్పు, ఆవాలు: చెంచా, జీలకర్ర: చెంచా, లవంగాలు: రెండు, ఎండుమిర్చి: రెండు, కరివేపాకు రెబ్బలు: రెండు, పచ్చిమిర్చి: రెండు, అల్లం తరుగు: చెంచా, ఉల్లిపాయలు: రెండు, బఠాణీ: పావుకప్పు, క్యారెట్: ఒకటి, బీన్స్ ముక్కలు: పావుకప్పు, బంగాళాదుంప: ఒకటి, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, కొత్తిమీర తరుగు: రెండు టేబుల్‌స్పూన్లు. తయారీ విధానం: స్టవ్‌మీద కుక్కర్‌ను పెట్టి... నెయ్యి వేయాలి. అది వేడెక్కాక ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, లవంగాలు వేసి వేయించుకోవాలి. ఆ తరువాత కరివేపాకు, పచ్చిమిర్చి, అల్లం తరుగు కూడా వేయించి ఉల్లిపాయ ముక్కలు, బఠాణీ, క్యారెట్ తరుగు, బీన్స్ ముక్కలు, బంగాళాదుంప ముక్కలు వేసి కలపాలి. తరువాత గోధుమరవ్వ, పెసరపప్పు, పసుపు, తగినంత ఉప్పు వేసి కలిపి రెండున్నర కప్పుల నీళ్లు పోసి మూత పెట్టాలి. రెండు కూతలు వచ్చాక స్టవ్‌ని కట్టేసి.. వడ్డించేముందు కొత్తిమీర వేయాలి.

**పెసలతో...** కావలసినవి: బియ్యం: కప్పు, పెసల మొలకలు: కప్పు, నెయ్యి: పావుకప్పు, బిర్యానీ ఆకు: ఒకటి, దాల్చినచెక్క: చిన్న ముక్క, లవంగాలు: మూడు, జీలకర్ర: ఒకటిన్నర చెంచా, పచ్చిమిర్చి: రెండు, అల్లం తరుగు: చెంచా, ఎరుపు - ఆకుపచ్చ రంగు క్యాప్సికం: ఒక్కోటి చొప్పున, ఇంగువ: చిటికెడు, కొబ్బరిపాలు: కప్పు, పుదీనా ఆకులు: పావుకప్పు, ఉప్పు: తగినంత.

**తయారీ విధానం:** స్టవ్‌మీద కడాయిని పెట్టి నెయ్యి వేయాలి. అది వేడెక్కాక బిర్యానీ ఆకు, దాల్చినచెక్క, లవంగాలు, జీలకర్ర వేసి వేయించుకోవాలి. తరువాత పచ్చిమిర్చి తరుగు, అల్లం తరుగు వేయించి ఎరుపు- ఆకుపచ్చ రంగు క్యాప్సికం ముక్కలు, ఇంగువ వేసి కలపాలి. రెండుమూడు నిమిషాలయ్యాక పెసల మొలకలు, కడిగిన బియ్యం, తగినంత ఉప్పు, పుదీనా ఆకులు, ఒకటిన్నర కప్పు నీళ్లు, కొబ్బరిపాలు వేసి బాగా కలిపి మూత పెట్టాలి. అన్నం ఉడికి... కిచిడీ దగ్గరకు అయ్యాక దింపేయాలి.



**సగ్గుబియ్యంతో...** కావలసినవి: సగ్గుబియ్యం: కప్పు, అటుకులు: అరకప్పు, నూనె: రెండు టేబుల్‌స్పూన్లు, ఆవాలు: చెంచా, జీలకర్ర: చెంచా, జీడిపప్పు: పావుకప్పు, పచ్చిమిర్చి: రెండు, కరివేపాకు రెబ్బలు: మూడు, వేయించిన పల్లీలు: కప్పు, బంగాళాదుంప ముక్కలు: అరకప్పు, క్యారెట్ తరుగు: అరకప్పు, ఉప్పు: తగినంత, కొబ్బరిపొడి: టేబుల్‌స్పూను. తయారీ విధానం: సగ్గుబియ్యాన్ని మూడునాలుగు గంటల ముందు నానబెట్టుకుని ఆ తరువాత నీటిని పూర్తిగా వంపేయాలి. అలాగే అటుకుల్ని ఓసారి నీటిలో వేసి... రెండు నిమిషాలయ్యాక గట్టిగా పిండి తీసుకోవాలి. ఇప్పుడు స్టవ్‌మీద కడాయిని పెట్టి నూనె వేయాలి. అది వేడెక్కాక ఆవాలు, జీలకర్ర, జీడిపప్పును వేయించుకో వాలి. తరువాత సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కరివేపాకు, పావుకప్పు పల్లీలు, బంగాళాదుంప ముక్కలు, క్యారెట్ తరుగు వేసి అన్నింటినీ వేయించాలి. ఇందులో సగ్గుబియ్యం, అటుకులు, తగినంత ఉప్పు, మిగిలిన పల్లీలతో బరకగా చేసిన పొడి, కొబ్బరిపొడి వేసి కలిపి స్టవ్‌ని సిమ్‌లో పెట్టాలి. అడుగు అంటకుండా మధ్యమధ్య కలుపుతూ ఉండి... సగ్గుబియ్యం మెత్తగా అయ్యాక దింపేయాలి.ని





# స్టామినా పెంచుకోవాలంటే?...

# ఇవి తినాల్సిందే..!

మీకు ఎప్పుడూ అలసటగా, బలహీనంగా అనిపిస్తుందా..? మీ రోజువారీ పనులు చేసుకోవడం కూడా ఇబ్బందిగా ఉందా? ఎప్పుడూ పడుకోవాలని, కూర్చోవాలని, రెస్ట్ పొజీషన్‌లో ఉండాలని అనిపిస్తుందా? మీ సమాధాం అవును అయితే మీ శరీరం లోపల నుంచి బలహీనంగా మారిందని అర్థం, అంటే మీ స్టామినా పూర్తైందని. స్టామినా ఎలా పెంచుకోవాలి? ఎనర్జిటిక్‌గా ఎలా ఉండాలని ఆలోచిస్తున్నారా..? మీ అలసట, బలహీనతకు చెక్ పెట్టడానికి ఉత్తమమైన మార్గం ఆహారం. మీ ఆహారంలో మార్పులు చేసుకుంటే.. మీ శరీరంలో శక్తిని తిరిగి నింపవచ్చు.

ఆరోగ్యకరమైన ఆహారం, చురుకైన జీవనశైలి, రోజూ వ్యాయామం చేయడం, ఒత్తిడిని నివారించడం, సరిపడా నీళ్లు తాగడం వంటి అలవాట్లు స్టామినా పెంచడానికి సహాయపడతాయని ఫ్యాట్ టు స్లిమ్ డైరెక్టర్, న్యూట్రిషనిస్ట్, డైటీషియన్ శిఖా అగర్వాల్ శర్మ అన్నారు. స్టామినాను పెంచుకోవడానికి మీరు మీ డైట్‌లో ఏ ఆహార పదార్థాలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్ ఏ, డి, ఇ, కె, బి2, బి5, బి12, బి6, ఐరన్, ఫాస్ఫరస్, క్యాల్షియం, జింక్, ఫోలేట్, సెలీనియం వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ప్రొటీన్ కండ రాలు, శరీర కణజాలాలను నిర్మిస్తుంది, మరమ్మత్తు చేస్తుంది. ఇది కాకుండా, గుడ్డు తింటే తక్షణ శక్తి లక్షిస్తుంది, స్టామినా మెరుగు పరుస్తుంది. గుడ్డులో తొమ్మిది ముఖ్యమైన అమైనో యాసిడ్స్ ఉంటాయి. ఇది అలసటతో పోరాడాటానికి సహాయపడే ఉత్తమమైన ఆహారాలలో ఒకటి.

హెూల్ వీట్..కార్బోహైడ్రేట్లు శరీరానికి అత్యంత ముఖ్యమైన శక్తి వనరులు, అయితే మంచి, చెడు పిండి పదార్థాలు రెండూ ఉంటాయి. శక్తిని పెంచడానికి, మంచి పిండి పదార్థాలు (కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు) పై దృష్టి పెట్టండి. ఈ పిండి పదార్థాలు రక్తప్రవాహంలోకి నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయి, ఇది రోజంతా మిమ్మల్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్, హెూల్‌మీల్ బ్రెడ్ దీనికి మంచి వనరులు.

చేపలు.. చేపలలో ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇది శరీరం, మనస్సు పనితీరును మెరుగుపరుస్తుంది. మీ ఆహారంలో సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపలను చేర్చండి. ఇందులో ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ఇవి స్టామినాను పెంచడానికి తోడ్పడతాయి.

సిట్రస్ పండ్లు... సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది, శక్తి స్థాయిని పెంచుతుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఈ పండ్లు శరీరం నుంచి విషాన్ని శుభ్రపరుస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలసట తగ్గించుకోవడానికి రోజూ తాజా కమల రసం తీసుకోండి.

ఆకుకూరలు... ఐరన్ లోపం వల్ల కూడా శరీరంలో సత్తువ తగ్గే అవకాశం ఉంది. శరీరమంతా ఆక్సిజన్‌ను తీసుకువెళ్లే హిమోగ్లోబిన్ ఉత్పత్తికి ఐరన్ అవసరం. ఐరన్ లోపాన్ని దూరం చేయడానికి మీ డైట్‌లో ఆకు కూరలను చేర్చండి, వీటిలో ఐరన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా పాలకూర మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఎర్ర రక్తకణాలను పెంచుతుంది. ఇవే కాకుండా అరటిపండ్లు, బాదం పప్పులు, బీన్స్, కాయధాన్యాలు, పాల ఉత్పత్తులు కూడా స్టామినాను పెంచడానికి సహాయపడతాయి.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబం ధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.













# త్వరలో మహాకాళి

హనుమాన్' తో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసిన క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌లో వరుస చిత్రాలు వస్తాయని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ క్రమంలో జై హనుమాన్ రూపొందుతున్నట్లు ప్రకటించి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచారు. ఈ నేపథ్యంలో ఈ యూనివర్స్‌లో తానొక్కడినే కాకుండా ఇతరుల దర్శకత్వం లోనూ సినిమాలు వస్తాయని తెలిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఈ యూనివర్స్‌లో మూడో చిత్రంగా ఫస్ట్ ఇండియన్ ఉమెన్ సూపర్ హీరో చిత్రం మహాకాళి రాబోతున్నట్లు తాజాగా ఈ రోజు(గురువారం) అధికారికంగా ప్రకటించి సినిమా ఎనౌన్స్‌మెంట్ గ్లిమ్స్ విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ కథ, స్క్రీన్ ప్లే అందించిన ఈ మూవీకి పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తుండగా దుగ్గల్ సమర్పణలో స్టూడియోస్ బ్యానర్‌పై రివాజ్ రమేష్ దుగ్గల్ నిర్మాణ రంగంలోకి అడుగుపెడుతోంది. ఈ సినిమాను పాన్ ఇండియాగా ఐమాక్స్ 3డీలో విడుదల చేయనున్నారు. బెంగాల్ నేపథ్యంలో ఆధ్యాత్మిక మరియు పౌరాణిక అంశాలను మిళితం చేస్తూ అద్భుతమైన విజువల్స్, ఎమోషనల్ గ్రిప్పింగ్ కథనంతో ఈ 'మహాకాళి' అనే సినిమాను తెరకెక్కిస్తున్నట్లు ప్రకటించారు. ఇది భారతదేశం నుంచి వస్తున్న మొదటి మహిళా సూపర్ హీరో చిత్రం, విశ్వంలోనే అత్యంత క్రూరమైన సూపర్ హీరో చిత్రంగా మేకర్స్ అభివర్ణించారు. తజాగా విడుదల చేసిన పోస్టర్‌లో ఒక అమ్మాయి తన తలను పులికి తాకించి ఉండడం బ్యాగ్రౌండ్‌లో విలేజ్ సెటప్ ఉండి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.



## డెలివరీ తర్వాత డిప్రెషన్‌కు గురయ్యాను : ఇలియానా

'దేవదాసు' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది గోవా బ్యూటీ ఇలియానా. తొలి సినిమానే తెలుగులో తిరుగులేని గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ తర్వాత పోకిరితో ఇండస్ట్రీ హిట్ సాధించింది. ఈ సినిమా తర్వాత ఇలియానా వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ హిట్లతో అగ్ర కథానాయకులతో సినిమాలు చేస్తూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. అయితే సినిమాల విషయం పక్కన పెడితే ఇలియానా తన ప్రియుడిని పెళ్లి చేసుకొని తల్లిగా మారిన విషయం తెలిసిందే. గత ఏడాది ఆగస్టు 1న ఈ బ్యూటీ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అప్పుడే 'కోవా ఫీనిక్స్ డోలన్' అంటూ పేరు కూడా పెట్టేసింది. ప్రస్తుతం తన బిడ్డ ఆలనా పాలన చూసుకుంటూ అమ్మతనాన్ని ఆస్వాదిస్తోంది. ఇదిలావుంటే తాను ప్రెగ్నన్సీ తర్వాత డిప్రెషన్‌కు గురవుతున్నట్లు ఒక పోస్ట్ పెట్టింది. డెలివరీ తర్వాత ప్రతి ఒక్కరికి డిప్రెషన్ అనేది సర్వసాధారణంగా ఉంటుంది. అయితే నేను దాని నుంచి బయటపడటానికి ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. డెలివరీ తర్వాత నిద్రలేమి సమస్యలు నన్ను వెంటాడుతున్నాయి. వాటి నుంచి బయటపడటం కోసం ప్రతి రోజు వ్యాయామం చేస్తున్నాను. కొన్నిసార్లు వ్యాయామం చేయటానికి కూడా సమయం కేటాయించలేకపోతున్నాను. నా కుటుంబం ప్రతీ విషయంలో నాకు తోడుగా ఉంది. నేను కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాను. ఇక తాను సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి చాలా రోజులైందని ప్రస్తుతం నేను తన కొడుకు ఆలనా పాలన చూసుకుంటూ బిజీగా ఉండటం వల్ల పోస్ట్ చేయలేకపోతున్నానని ఇలియానా ఇన్‌స్టాలో రాసుకొచ్చింది.

## స్మోకింగ్ చేస్తూ కెమెరాకు చిక్కిన విష్ణుప్రియ

బిగబాస్ తెలుగు సీజన్ 8 అనుకున్న విధంగానే రోజుకో మలుపు తిరుగుతూ ఉంది. సెప్టెంబర్ 1న మొదలైన ఈ రియాలిటీ షోకు వచ్చిన 14 మందిలో ఆరుగురు ఎలిమినేట్ అయి ఇంటికి వెళ్లిపోయారు. ఆపై అంతకుముందు సీజన్‌లలో పాల్గొన్న వారు 8 మంది కొత్తగా వైల్డ్ కార్డ్ ద్వారా ఎంట్రీ ఇవ్వడంతో హౌజ్ ఇప్పుడు కంటెస్టెంట్స్‌తో కలకలలాడుతుంది. వాళ్లు రాగానే ఎలిమినేషన్ జరగడం రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం కూడా జరిగిపోయి మళ్లీ అంతా నార్మల్ గేమ్‌కు వచ్చారు. అయితే ముఖ్యంగా ఈ సమయంలోనే హౌజ్‌లోని మెంబర్స్ నడవడికను బిగ్‌బాస్ యావత్ రాష్ట్ర ప్రజల ముందు ఉంచుతోంది. ఇక కంటెస్టెంట్స్ తమ ఓపికను,అలవాట్లను కంట్రోల్ చేసుకోలేక తమ వాస్తవ ప్రవర్తనతో అడ్డంగా బుక్ అవుతున్నారు. రెండు వారాల క్రితం ఇద్దరు మేల్, ఫిమేల్ కంటెస్టెంట్స్ మధ్య ఏదో జరుగుతుందంటూ సోషల్ మీడియాలో రచ్చ కాగా తాజాగా విష్ణుప్రియ ఆ లిస్టులో చేరింది. ప్రస్తుతం ఈ సీజన్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్, ప్రజల్లో గుర్తింపు ఉన్న యాంకర్ విష్ణుప్రియ పొగ తాగుతూ కెమెరాలకు చిక్కింది. ఇటీవల హౌజ్‌లోకి వచ్చిన అనంతరం ఓ ఎపిసోడ్‌లో నిఖిల్ మణికంఠను అమాంతం ఎత్తుకెళ్లి స్విమ్మింగ్ పూల్ పడేస్తున్న సమయంలో బ్యాగ్రౌండ్‌లో ఉన్న స్మోకింగ్ జోన్‌లో విష్ణుప్రియ సిగరెట్ తాగుతూ కనిపించింది. అయితే, అక్కడున్నది సీత అని కొందరు డౌట్ పడినప్పటికీ ఆరోజు ఎపిసోడ్‌లో విష్ణుప్రియ ధరించిన బ్లాక్ అండ్ వైట్ బుల్లి గౌను బట్టి అక్కడున్నది విష్ణు ప్రియనే అని నిర్ధారణ చేస్తున్నారు.







## వార్2కి తారక్ రెడీ

తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్‌తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ –హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్‌డ్ సీక్వెన్సెస్ ప్లాన్ చేస్తున్నారట ఫిల్మ్ మేకర్స్. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. ఇంతకీ అదేంటంటే..వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్‌డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది. ప్రత్యేకమైన డైట్‌ని పాటిస్తూ ఇద్దరు హీరోలు కండలు తిరిగిన శరీరాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వీరిద్దరి మధ్య 'హ్యాండ్ టూ హ్యాండ్' ఫైట్ సీక్వెన్సెస్ కూడా ఉండనున్నాయట. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అవతారమెత్తిన తారక్‌కి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడం విశేషం. అసాధారణమైన యాక్టింగ్, పవర్ ఫుల్ డైలాగ్ డిక్షన్, స్టైలిష్ డ్యాన్సులతో సకలవల్లభుడిగా తెలుగు ప్రేక్షకులకు మాత్రమే పరిమితమైన తారక్ ని బాలీవుడ్ తొలిసారి విట్ నెస్ చేయబోతుంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా దర్శక నిర్మాత ఆదిత్యా చోప్రా ఇప్పటికే ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలని ఇన్‌క్లూడ్ చేశాడు. ఫ్యూచర్‌లో టైగర్ 3, ఆల్ఫా, పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నాడు.

## ఐటం సాంగ్ లో పూజా హెగ్డే... హీరో ఎవరో తెలుసా?

వరుసగా సూపర్ హిట్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారిన పూజాహెగ్డేకు ప్రస్తుతం కాలం కలిసి రావడంలేదు. గతేడాది వరుసగా సినిమాలన్నీ పరాజయం పాలవడంతో నిర్మాత, దర్శకులు, హీరోలు పూజాను దూరం పెట్టడం ప్రారంభించారు. సినిమా అవకాశాలు రావడంలేదని దిగులుచెందుతున్న సమయంలోనే గుంటూరు కారం, ఉస్తాద్ భగత్ సింగ్ లాంటి సినిమాల్లో వచ్చిన అవకాశాలు కూడా దురదృష్టవశాత్తూ ఈ ముద్దుగుమ్మ నుంచి దూరమయ్యాయి. అలాంటి స్థితిలో ఉన్న ఈ అమ్మడుకు అనుకోకుండా ఓ స్టార్ డైరెక్టర్ పిలిచి అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. రవితేజ హీరోగా సినిమాను రూపుదిద్దుతున్న ఈ డైరెక్టర్ ఒక ప్రత్యేక గీతంలో నర్తించేందుకు పూజాను ఒప్పించినట్లు తెలుస్తోంది. చాలాకాలం తర్వాత స్టార్ హీరో సరసన స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం రావడంతో ఈ సినిమా విడుదలైన తర్వాత కచ్చితంగా అవకాశాలు వస్తాయనే నమ్మకంతో ఈ బుట్టబొమ్మ ఉంది. రంగస్థలం సినిమాలో కూడా రామ్ చరణ్ తో ఒక స్పెషల్ సాంగ్ చేసింది. అది బ్లాక్ బస్టర్ గా నిలిచింది. నాగచైతన్య సరసన ఒక లైలాకోసం సినిమాతో తెలుగు పరిశ్రమకు పూజా పరిచయం అయింది. ముకుందతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఆ తర్వాత హృతిక్ రోషన్ సరసన మొహంజదారో సినిమాలో అవకాశం రావడంతో బాలీవుడ్ కు వెళ్లిందికానీ ఆ సినిమా ఫ్లాపవడంతో వెంటనే తిరిగి టాలీవుడ్ కు వచ్చేసింది. ఆ సమయంలో చేసిన సినిమాలన్నీ సూపర్ హిట్ గా నిలవడంతో పూజాను గోల్డెన్ లెగ్ అంటూ పరిశ్రమ మొత్తం ఆమె వెంట పడింది. కొంతకాలం తర్వాత పెద్ద హీరోలతో చేసిన సినిమాలన్నీ ఫ్లాపవడంతో ఎటువంటి కథలను ఎంచుకోవాలో ఈ బ్యూటీకి అర్థం కాలేదు. తెలుగులో ఏమైనా మంచి అవకాశాలు వస్తాయేమోనన్న ఆశతో ఎదురుచూస్తోంది.





## ఎరుపు రంగు దుస్తుల్లో జ్యోతిరాయ్ బోల్డ్ లుక్స్

బుల్లితెరపై గుప్పెడంత మనసు సీరియల్‌తో జగతి అనే పాత్రలో జ్యోతి రాయ్ తెలుగు ప్రేక్షకులను బాగా ఆకట్టుకోవడమేకాదు.. ఎప్పటికప్పుడు తన హాట్ ఫొటోస్ ను సోషల్ మీడియాద్వారా షేర్ చేస్తుంటుంది. గుప్పెడంత మనసు సీరియల్ లో జ్యోతిరాయ్ ను చూసిన ప్రేక్షకులు ఆమె ఇన్ స్టాగ్రామ్ ఖాతాను ఫాలో అవడం మొదలుపెట్టారు. ఒకరకంగా జ్యోతిరాయ్ షేర్ చేసే ఫొటోలు చూసి కళ్లు తిరిగి పడిపోతున్నారంటే అతిశయోక్తి కాదు. చీర కట్టుకొని సీరియల్ లో ఎంతో ఒద్దికగా, పద్దతైన పాత్రలో నటించిన జ్యోతిరాయ్ సోషల్ మీడియాలో మాత్రం అందాలను ఆరబోస్తుంటారు. జోగుల సీరియల్‌తో కన్నడిగులకు వెంటనే గుర్తొస్తుంది. జీ కన్నడలో ప్రసారమైన ఈ సీరియల్‌లో దేవకి పాత్రలో నటించిన ఆమెను అభిమానులు మరచిపోలేరు. జగతి ప్రస్తుతం ఏ మాస్టర్ పీస్ అనే సినిమాలో, ప్రెట్టీ గర్ల్ అనే వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. ఇవి త్వరలోనే విడుదల కాబోతున్నాయి. ఏ మాస్టర్ పీస్ చేస్తున్న సమయంలోనే ఈ సిరీస్ దర్శకుడు సురేష్ కుమార్ తో ప్రేమలో పడింది. తన ఇన్ స్టా హ్యాండిల్ పేరు కూడా మార్చేసుకుంది. ఈ ఇద్దరి ప్రేమకు సంబంధించిన వార్తలు కూడా ప్రతిరోజు వస్తూనే ఉంటాయి. వీరి రొమాంటిక్ ఫొటోలపై నెటిజన్లు చర్చ పెడుతుంటారు. జయసుధ చిన్న తప్పు ఖరీదు రూ.200 కోట్లు! ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేయబోతున్న చిత్రంలో ఓ పాత్ర దక్కించుకున్నట్లు తెలుస్తోంది. సురేష్ కుమార్ కు ప్రశాంత్ నీల్ స్నేహితుడు కావడంతో జ్యోతిరాయ్ కు ఈ సినిమాలో ఓ కీలకమైన పాత్ర దక్కినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే అధికారికంగా సమాచారం రావాల్సి ఉంది. సోషల్ మీడియాలో ఫొటోలను చూసిన కుర్రకారు టాలీవుడ్ హీరోయినా? లేదంటే బాలీవుడ్ హీరోయినా? ఎవరు? అంటూ కామెంట్లు పెడుతున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com